# కాంగ్రెస్, బీజేపీ వైపు మిరుదొడ్డి బీఆర్ఎస్ నాయకుల చూపు?

- సమన్వయ లోపంతో తెలంగాణ ఉద్యమకారులు వేరే పార్టీ వైపు మొగ్గు
- ఉద్యమకారులను పట్టించుకోవడం లేదని ఆరోపణ

నవ తెలంగాణ మిరు దొడ్డి


మిరుదొడ్డి మండలానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడానికి సిద్ధమవుతున్నారని తెలిసింది. తెలంగాణ ఉద్యమ కాలంలో అనేక పోరాటాలు చేసినవారు రాష్ట్రం ఏర్పాటు అయ్యాక కూడా బంగారు తెలంగాణ నిర్మాణంలో పునరంకితం అయ్యారు. దివంగత నేత రామలింగాడ్డి మరణం తరవాత దుబ్బాక రాజకీయాల్లో పెను మార్పులు చెందుతున్నాయి. మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి దుబ్బాక కావడంతో ఆయన ఈసారి దుబ్బాక ఎమ్మెల్యేగా పోటీ చేయనున్నారు.

ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి కార్యకర్తలను సక్రమంగా పట్టించుకోవడంలేదని మిరుదొడ్డి మండల నాయకులు ఆగ్రహంతో ఉన్నట్లు వినిపిస్తుంది. మొదటి నుండి పార్టీ కోసం పని చేస్తున్న నాయకులు పట్ల చిన్న చూపు చూస్తున్నట్లు కనిపిస్తుంది. మండల కేంద్రానికి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు మరియు పార్టీ కార్యక్రమాలకు వచ్చినా స్థానికంగా ఉన్న టీఆర్ఎస్ కార్యకర్తలకు సమాచారం లేకపోవడంతో కార్యకర్తల్లో అసంతృప్తి మొదలైంది. మండలంలో కొంతమంది ప్రజా ప్రతినిధులు, ఉద్యమకారులతో పాటు పలువురు సీనియర్ బీఆర్ఎస్, నాయకులు పార్టీ పట్ల తీవ్ర అసంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తోంది.

పార్టీలో గౌరవం లేనపుడు వేరే మార్గం చూసుకోడమే మంచిదని ఆలోచన చేస్తున్నారు. మరి కొంతమంది బీజేపీలో చేరడానికి సమాలోచన చేస్తున్నారు. ఒకరిద్దరు బీజేపీలోకి పోతే బాగుంటుందని చెప్పుతుండగా మెజార్టీ సభ్యులు, నాయకులు కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. వీరు కనుక చేరితే మండలంలో కాంగ్రెస్ పుంజు కోవడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇది ఇలా జరుగుతుంటే టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ను సమానం చేయడంలో నిర్లక్ష్యంగా ఉన్నట్లుగా తెలుస్తుంది. ఎవరు బిజెపి కాంగ్రెస్ పార్టీలో చేరుతారో వేచి చూడాల్సి ఉంది.


1

నవతెలంగాణ





మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

సోమవారం 10 జులై 2023


# సింగూరు జలాలు అందేనా?



- సింగూరు జలాల కోసం రైతుల ఎదురుచూపులు
- ఖరీఫ్ సాగుకు సిద్ధమవుతున్న రైతులు
- వర్షాలు కురిస్తేనే నీళ్లు వస్తాయంటున్న ఇరిగేషన్ అధికారులు
- అయోమయంలో రైతులు

నవతెలంగాణ పుల్కల్

ఉమ్మడి మెదక్ జిల్లాలో అతిపెద్ద ప్రాజెక్టు సింగూరు. ఈ ప్రాజెక్టు నీటి సామర్థ్యం 29.9 టీఎంసీలు. ఈ ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి మెదక్ జిల్లాలోని రైతుల సాగు కోసం ఎడమ కాల్వ ద్వారా 45 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామని నాయకులు పదేపదే చెప్పడంతో ఈ సంవత్సరం రైతులు ఎక్కువ శాతం వరి పంట పైనే మక్కువ చూపుతున్నారు. వర్షాకాలం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు చుక్క నీరు వదలక పోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. రాజకీయ నాయకులు మాత్రం ఇదిగో వస్తాయి అదిగో వస్తాయి అంటున్నారే తప్ప ఇప్పటివరకు పుల్కల్ ఉమ్మడి మండలంలో కాల్వలు లేక పోవడం... ఉన్న కాల్వలలోకి నీరు రాకపోవడంతో రైతులు వాపోతున్నారు. రైతులు ఇదివరకే మరి నారుమళ్లను సిద్ధం చేసుకున్నారు. కొన్ని గ్రామాలలో చెరువుల కింద రైతులు దుక్కులు దున్నడం ప్రారంభించారు. నెల రోజులు గడిచినా భారీ వర్షాలు పడకపోవడంతో బోరు బావుల కింద కొందరు వరి నాట్లు వేసేందుకు సిద్ధమవుతున్నారు. మరికొందరు రైతులు సింగూరు కాల్వపై ఆధారపడి వరి నారుమళ్లను సిద్ధం చేసుకున్నారు. ప్రాజెక్టు అధికారులు ఎప్పుడూ నీరు వదులుతారో..? అని రైతులు ఎదురుచూస్తున్నారు. ఎడమ కాల్వ మరమ్మతు కోసం రాష్ట్ర ప్రభుత్వం వేల కోట్ల రూపాయలను వెచ్చించినప్పటికీ అధికారుల జాడే లేకపోవడంతో పలు గ్రామాల రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని పదేపదే ప్రజా ప్రతినిధులు పలు సందర్భాల్లో చెప్పినప్పటికీ ఇప్పటివరకు ఏ ఒక్క అధికారి రైతుల గురించి పట్టించుకోకపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పుల్కల్ ఉమ్మడి మండలంలోని రైతులు ఎక్కువ శాతం వరి పంటపై ఆధారపడ్డారు. ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి వెంటనే సింగూరు ఎడమ కాల్వ ద్వారా రైతులకు సాగునీరు విడుదల చేయాలని వేడుకుంటున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టులో 18 టీఎంసీల నీరు నిల్వ ఉంది. నీరు వదలడానికి ఎత్తిపోతల పథకంలో ట్రాన్స్‌ఫార్మర్ పేలిపోయి నెలలు గడుస్తున్నా దానికి పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. ఈ విషయంపై ఇరిగేషన్ శాఖ ఏఈ నాగరాజు, మహిపాల్ ను వివరణ కోరగా ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 29.9 టీఎంసీలని ఇప్పుడు ప్రాజెక్టులో కేవలం 18 టీఎంసీల నీరు మాత్రమే నిల్వ ఉందని అన్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రాజెక్టులోకి భారి నీరు వస్తేనే ఎడమ కాల్వ ద్వారా వ్యవసాయానికి నీరు వదిలే అవకాశం ఉందన్నారు.






## ఐక్య పోరాటాల ద్వారానే కార్మికుల సమస్యల పరిష్కారం

కార్మికుల అభినందన సభలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బీరం మల్లేష్, పార్లే ఆగ్రో యునియన్ అధ్యక్షులు రాజయ్య




నవ తెలంగాణ - పటాన్‌చెరు

ఐక్య పోరాటాల ద్వారానే కార్మికుల సమస్యల పరిష్కారమవుతాయని, ఐక్యంగా ఉంటేనే ఏదైనా సాధ్యమని కార్మికుల అభినందన సభలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బీరం మల్లేష్, పార్లే ఆగ్రో యునియన్ అధ్యక్షులు కే రాజయ్య అన్నారు. పార్లే ఆగ్రో పరిశ్రమలో జరిగిన రెండో చారిత్రాత్మక వేతన ఒప్పందంగా వారు అభివర్ణించారు. ఆదివారం నిర్వహించిన అభినందన సభలో వారు మాట్లాడుతూ సీఐటీయూ కార్మికుల పక్షాన ఉంటూ వారి కష్టసుఖాలలో పాలు పంచుకుంటుందని చెప్పారు. కార్మికులకు చట్టపరమైన సౌకర్యాలు కల్పిస్తూ మంచి వేతన ఒప్పందాలు చేయడం కేవలం సీఐటీయూకే సాధ్యమన్నారు. కార్మికుల కోసం త్యాగాలు చేసేది సిఐటియునేనని కార్మికులు ఐక్యంగా ఉంటే ఏదైనా సాధ్యమవతాధనటానికి పార్లే ఆగ్రో కార్మికులే నిదర్శనం అన్నారు. పోరాటాల ద్వరానే సమస్యలు పరిష్కారం అవుతాయని మరోసారి రుజువు అయిందన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పాండురంగారెడ్డి, కిర్బి నాయకులు సుధాకర్, తలారి శ్రీనివాస్ ,క్రౌన్ బీర్ నాయకులు శ్రీధర్, పార్లే యూనియన్ నాయకులు సంతోష్ గౌడ్, జంగయ్య, కిరణ్, సుజీత్, సుధాకర్, రాజశేఖర్, రాములు, జహంగీర్ పాల్గొన్నారు.

## తిమ్మాపూర్ గ్రామాన్ని జిల్లా కలెక్టర్, సీపీ సందర్శించాలి: కేవీపీఎస్

నవ తెలంగాణ - సిద్దిపేట

జగదేపూర్ మండలం తిమ్మాపూర్ గ్రామంలో దళితులు కుల వివక్షకు గురౌతున్నారని, వెంటనే ఆ గ్రామాన్ని జిల్లా కలెక్టర్, సీపీ సందర్శించి వివక్షకు గురిచేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బక్కెల్లి బాలకిషన్, కర్రోల్ల నవీన్ కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ గ్రామంలో ప్రజలు కుల వివక్ష ఎదుర్కొంటున్నారని, దాదాపు నాలుగు రోజులు గడిచినా ఇంతవరకు అధికారులు సందర్శించకపోవడంతో ఆందోళన చెందుతుందుతున్నారని అన్నారు. సెలూన్ షాపులో ఎస్సిలకు క్షవరం చేయమని, చెట్టు కింద చేస్తామంటూ చెప్పాడని అన్నారు. దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ అవమాన పరుస్తున్న తిమ్మాపూర్ గ్రామానికి చెందిన టీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు, మరి కొంతమంది పెద్దలు గత నెల 8న దశాబ్ది దినోత్సవాల సందర్భంగా చెరువు పండుగ భోజనాలు ఏర్పాటు చేసినప్పుడు అన్ని కులాలు చెందిన వారికి సమానంగా భోజనం పెట్టాలంటే.. దళితులు మీరు వడ్డీస్తారా అంటూ అవమానపరిచారని అన్నారు. అవమానం భరించలేక దళితులు స్థానిక తహసీల్దార్, ఎస్ ఐలకు ఫిర్యాదు చేశారని, నాలుగు రోజులు గడుస్తున్న ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఈ అమానుష చర్యలకు కారకులైన ప్రతీ ఒక్కరిపై ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. తక్షణమే ఈ చర్యలపై అధికారులు స్పందించాలని డిమాండ్ చేశారు.

## జంగంపేట రవీందర్‌కు ఉత్తమ అవార్డు

నవతెలంగాణ జిన్నారం



క్రీడారంగం, క్రీడాకారుల అభివృద్ధి, జర్నలిస్టుగా సామాజికంగా అద్భుతమైన స్ఫూర్తిదాయకమైన కార్యక్రమాలను చేపడుతున్నందుకుగాను జిన్నారం మండలం జంగంపేటకు చెందిన కమ్మరి రవీందర్ ను రాష్ట్రస్థాయిలో ఎంపిక చేస్తూ రాష్ట్ర వికలాంగుల సమితి అరుదైన ఎక్సలెన్స్ అవార్డుతో సత్కరించింది. ఈ మేరకు రాష్ట్ర రాజధాని నగరమైన హైదరాబాద్ రవీంద్రభారతిలో కమ్మరి రవీందర్ ను అత్యుత్తమ పురస్కారంతో సముచితంగా గౌరవించింది. రాష్ట్ర క్రీడా సంఘంతో పాటు జర్నలిస్టుగా ఎన్నో సేవలు చేస్తున్నప్పటికీ రాష్ట్రస్థాయి అరుదైన ఎక్సలెన్స్ అవార్డును తెలంగాణ రాష్ట్ర భాష సంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి ఆధ్వర్యం లో ఎక్సలెన్స్ అవార్డ్ 2023 గాను గుమ్మడిదల నవ తెలంగాణ రిపోర్టర్గా ,రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ సభ్యునిగా, మెదక్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ సెక్రటరీగా విభిన్నమైన రంగాలలో సేవలందిస్తున్న క్రమంలో తెలంగాణ రాష్ట్ర టి.ఆర్. వి. ఎస్. సంస్థ తెలంగాణ రాష్ట్ర ఎక్సలెన్స్ ( ఉత్తమ) అవార్డు ను అందించడం సంతోషంగా ఉందంటూ కమ్మరి రవీందర్ ఆనందం వ్యక్తం చేశారు. రవీంద్ర భారతిలో జరిగిన కార్యక్రమంలో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవ రెడ్డి ల, సంస్థ రాష్ట్ర అధ్యక్షులు నయీమ్ ,జబర్దస్త్ ఫ్రేమ్,వన్స్ మోర్ వాసు,చేతుల మీదుగా ఎక్స్ లెన్స్ అవార్డు అందుకోవడం తనపై బాధ్యతలు మరింతగా పెంచిందని గుర్తు చేశారు. మట్టిలో మాణిక్యాలంటే క్రీడాకారులను తయారు చేయడమే ధ్యేయంగా మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో వాలీబాల్ క్రీడలను,క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ ఎక్సెన్స్ అవార్డును మట్టిలో మాణిక్యాల లాంటి క్రీడాకారులకు, యువ జర్నలిస్టులకు అంకితం చేస్తున్నట్లు జగంపేట కమ్మరి రవీందర్ తెలిపారు. అవార్డును అందించినందుకు సదరు సంస్థల ప్రతినిధులకు, శ్రేయోభిలాషులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## గులాబీ మాయమైన జహీరాబాద్

నేడే ఢిల్లీ వసంత్ మంత్రి హరీష్ రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక

సంఘీభావం తెలుపుతూ గురుజువాడ యువకులు కాలినడకన

నవతెలంగాణ జహీరాబాద్



జహీరాబాద్ నియోజకవర్గానికి చెందిన సామాజిక ఉద్యమకారులు ఢిల్లీ వసంత్ సోమవారం ఉమ్మడి మెదక్ జిల్లా ఇంఛార్జి, మంత్రి హరీష్ రావు ఆధ్వర్యం లో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న ఇదివరకే ప్రకటించారు. పట్టణంలోని యన్ కన్వెన్షన్ హాల్లో ఈ సభకు పూర్తి ఏర్పాట్లు చేశామని బృందం సభ్యులు ఆదివారం తెలిపారు. ఈ నేపథ్యంలో ఆయన బృంద సభ్యులు పట్టణ పుర వీధులన్ని గులాబీ మయంగా మార్చేశారు. మహారాష్ట్ర నేతలు పూణే లోని యం.ఐ.టి స్కూల్ అధినేత శ్రీ రాహుల్ విశ్వనాథ్ కరాడ్, మహారాష్ట్ర రైతు నేత బి.ఆర్.యస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే శ్రీ శంకర్ అన్న దోంగ్డేతో పాటు తెలంగాణ ప్రముఖ కవి, గాయకులు, సాహితి వేత్త అయిన ప్రస్తుత యం.యల్.సి శ్రీ గోరేటి వెంకన్న లు హాజరు కానున్నారు. ఢిల్లీ వసంత్ బి.ఆర్.యస్ పార్టీ లో చేరికను స్వాగతిస్తూ... ఆయనకు సంఘీభావం తెలిపుతూ కోహీర్ మండలం గురుజువాడ గ్రామానికి చెందిన కొంతమంది యువకులు తమ గ్రామం నుండి పాదయాత్రగా వచ్చి ఢిల్లీ వసంత్‌కు సంఘీభావం తెలిపారు. శ్రీనివాస్, విష్ణు వర్ధన్, సాగర్, బ్యాగరి శ్రీనివాస్, కర్ణె చిన్న జె. సుదీర్, బి. చింటు, మహేష్ , మ్యాతరి చింటు, బి. శ్రీరాం, తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

నవతెలంగాణ రామచంద్రాపురం



పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి అన్నారు. దోమల నివారణ కై మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు ప్రతి ఆదివారం 10 గంటలకు 10 నిమిషాలు కార్యక్రమంలో భాగంగా ఆదివారం కార్పొరేటర్ నివాసంలో మొక్కల కుండీలో నిలిచిన నీరును ఆమె శుభ్రం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఇంటి పరిసరాలలో మురికి నీటి నిల్వ లేకుండా చూసుకోవాలని, ఇంటి నుంచి బయటకు వెళ్లే నీరు పూర్తి స్థాయిలో డ్రైనేజీలోకి లేదా ఇంకుడు గుంతలలోనికి వెళ్లే విధంగా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. వర్షాకాలంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని రోగాల బారిన పడకుండా ఉండేందుకు ప్రయత్నించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంటమాలజీ ఏఈ శంకర్, సూపర్వైజర్ ఇజాజ్, కార్మికులు పాల్గొన్నారు.

# నెలలో టీహెచ్ఆర్ నగర్‌కు బస్తీ దవాఖాన

టీహెచ్ఆర్ నగర్ శ్రీముత్యాల పోచమ్మ ఆలయ ఐదవ వార్షికోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు




నవ తెలంగాణ - సిద్దిపేట

పట్టణంలోని టీహెచ్ఆర్ నగర్‌లో నెల రోజులలో బస్తీ దవాఖాన ప్రారంభిస్తామని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. రేషన్ షాపు కావాలని ప్రాంత వాసుల కోరిక మేరకు వెంటనే ఏర్పాటు చేయిస్తానని మంత్రి భరోసా ఇచ్చారు. ఆషాఢ మాసం పురస్కరించుకుని పట్టణ టీహెచ్ఆర్ నగర్ లోని శ్రీ ముత్యాల పోచమ్మ ఆలయంలో ఐదవ వార్షికోత్సవ వేడుకలు, బోనాల జాతర పండుగ సందర్భంగా మంత్రి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీ వాసులకు ఆలయ ఐదవ వార్షికోత్సవం, బోనాల పండుగ జాతర పండుగ శుభాకాంక్షలు తెలిపారు. టీహెచ్ఆర్ నగర్ శరవేగంగా అభివృద్ధి చెందుతున్నదని, పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా ఈ ప్రాంతంలో రోడ్లు, మురికి కాల్వలకు దశల వారీగా నిధులు విడుదల చేయిస్తానని హామీనిచ్చారు. అమ్మదయతో ప్రజలంతా సుభిక్షంగా, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కొండం కవిత సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**రాష్ట్రానికే వైశ్య సదన్ మోడల్**

వైశ్య సదన్, గౌడ ఫంక్షన్ హాల్ ప్రారంభానికి సిద్ధమయ్యాయని, నెలలోపు మిగులు పనులన్నీ పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని, రాష్ట్రానికే వైశ్య సదన్ మోడల్ అని రాష్ట్ర, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. సిద్దిపేట శివారులో జీం1 విధానంలో నిర్మించిన వైశ్య సదనం, రేణుకా ఎల్లమ్మ దేవాలయ సమీపంలోని గౌడ ఫంక్షన్ హాల్ పనులను మంత్రి పరిశీలించారు. ఇప్పటికే కేటాయించిన నిధులు సరిపోక పోవడంతో అదనంగా నిధులు మంజూరు చేసినట్లు వైశ్య ప్రతినిధులతో చర్చించారు. రాష్ట్రానికే వైశ్య సదన్ మోడల్ గా నిర్మితమైందని, వేలాది మంది సీటింగ్ కెపాసిటీతో సిద్దిపేటలోనే అతిపెద్ద ఫంక్షన్ హాల్ గా ఉంటుందని, అలాగే ఆత్మగౌరవ ప్రతీకగా సిద్దిపేట గౌడ ఫంక్షన్ హాల్ నిర్మితమైందని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ కు సిద్దిపేట వైశ్యులకు ఉన్న అనుబంధం విషయాలను గుర్తు చేశారు. వైశ్య సదనం ప్రధాన పనులు పూర్తికాగా పెండింగ్ పనులు త్వరితగతిన చేయాలని, పార్కింగ్ వసతికి అనుకూలంగా ఉండేలా అడ్డుగా ఉన్న స్టోన్ పనులు పూర్తి చేసి సాధ్యమైనంత త్వరగా వినియోగంలోకి తీసుకు రావాలని అధికారులను, కాంట్రాక్టరును అదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, సుడా చైర్మన్ రవీందర్ రెడ్డి, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు కొండం సంపత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మచ్చ విజిత-వేణుగోపాల్ రెడ్డి, వైశ్య సంఘం ప్రతినిధులు కొమురవెల్లి అంజయ్య, పుల్లూరి శివకుమార్, అనిల్ శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచాలి

- సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబొయిన ఎల్లయ్య





నవ తెలంగాణ- గజ్వేల్

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన గ్రామపంచాయతీ కార్మికుల బతుకులు మారడం లేదని కనీస వేతనాలు రూ.26 వేలకు పెంచి అమలు చేయాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని సీ ఐ టీ యూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం గజ్వేల్ ఐవోసి వద్ద పంచాయతీ కార్మికులు సమ్మె చేశారు. గ్రామ పంచాయతీ యూనియన్ మండల కార్యదర్శి బెజుగామ స్వామితో కలిసి ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులు వేతనల పెంపుదల కోసం సమ్మె చేయడం జరుగుతుందని తెలిపారు. వేతనాలు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం కు అనేకసార్లు మొరపెట్టుకున్నామన్నారు. పెరుగుతున్న ధరలతో ప్రభుత్వం ఇచ్చే వేతనాలు 9,500 సరిపోవడం లేదని అన్నారు. అనేక గ్రామాల్లో వీటిని కూడా అమలు చేయని పరిస్థితి ఉందని అన్నారు. 11వ పిఆర్సి ప్రకారం కనీస వేతనం 19500 నిర్ణయించిందని వాటిని కూడా అమలు చేయని పరిస్థితి ఉందని అన్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు గ్రామ ప్రజల కోసం ఆరోగ్యాలు పాడైన పని చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచాలని అన్నారు. కార్మికులందరికీ ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలని గుర్తింపు కార్డులు డ్రెస్సులు సబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆదివారం పండుగ సెలవులు కట్టి ఇవ్వాలని వేధింపులు అరికట్టాలని అన్నారు. ప్రమాద బీమా 10 లక్షలు చెల్లించాలని, అర్హులైన వారికి కరోబాలుగా నియమించాలని, కారోబార్లను పంచాయతీ కార్యదర్శుల ప్రమోషన్ చేయాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ యూనియన్ సిఐటియు నాయకులు మహాలక్ష్మి ఎస్ మల్లయ్య నాంపల్లి తిరుపతి లచ్చయ్య పెంటవ్వ బాలవ్వ ఎల్లం సతయ్య నరేష్ పొశయ్య పాల్గొన్నారు

**పంచాయతీ కార్మికులను బెదిరిస్తే సహించం**

నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్

గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె చట్టబద్ధమైన సమ్మె ప్రభుత్వం, అధికారులు బెదిరించి కార్మికులను భయభ్రాంతులకు గురి చేయాలని చూస్తే సహించబోమని, మరింత రెట్టింపు ఉత్సాహంతో పోరాటం చేస్తామని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆదివారం నాటికి గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె నాలుగో రోజుకు చేరుకున్న సందర్భంగా సమ్మె శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా పంచాయతీ కార్మికులు పెద్ద ఎత్తున సమ్మె చేస్తుంటే జిల్లా యంత్రాంగం డిపిఓ కార్మికులను బెదిరించి పనులు చేయించాలని చూస్తున్నారని అన్నారు. వారు ససేమిరా అంటే రోజువారి కూలీగా పెట్టి పనులు చేయించే పద్ధతి చేస్తున్నారని, ఇది సరైన పద్ధతి కాదని ప్రభుత్వానికి అధికారులకు చిత్తశుద్ధి ఉంటే పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని హితవు పలికారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి సమ్మె చేసే కంటే ముందే 45 రోజుల ముందు సమ్మె నోటీస్ ఇచ్చి క్రింది స్థాయి వరకు జిల్లా కలెక్టర్ పంచాయతీ కార్యదర్శి వరకు సమ్మె నోటీసులు అందించామని, అప్పుడు నోరు తెరవని ప్రభుత్వము ప్రభుత్వ అధికారులు పంచాయతీ కార్యదర్శులు సమ్మె చేస్తున్నప్పుడు కార్మికులను అడ్డుకోవడం అనేది అర్థరహితమైన చర్య అని, కార్మికుల సమ్మెను అడ్డుకోవాలని చూస్తే ప్రజా సంఘాలన్నీ ఏకం చేసి విశాల్ ఐక్య ఉద్యమాన్ని నిర్మిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కార్మికుల సమస్యలు పరిష్కరించటానికి కార్మిక సంఘాల జేఏసీ నాయకులతో చర్చలకు పిలిచి సమ్మెను విరమించేందుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. సమ్మెలో గ్రామపంచాయతీ కార్మికులు అర్బన్ మండల నాయకులు రాయ నర్సు, యాదగిరి, మల్లయ్య, తదితరులు పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

**నవతెలంగాణ-దుబ్బాక:** గ్రామపంచాయతీ కార్మికుల సమస్య పరిష్కరించాలని కోరుతూ దుబ్బాక లో పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె ఆదివారంతో నాలుగో రోజుకు చేరింది. వీరికి సీఐటీయూ సంఘీభావం తెలిపింది. ఆదివారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట మండలంలోని గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు సిఐటియు సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు కొంపల్లి భాస్కర్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేసి గ్రామపంచాయతీ కార్మికులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు.అధికారులచే కార్మికుల పట్ల బెదిరింపులకు పాల్పడే విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం మానుకోవాలని హెచ్చరించారు. డిమాండ్ చేశారు.పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారమయ్యేంతవరకు సిఐటియు అండగా ఉంటుందని స్పష్టం చేశారు.ఈ సమ్మెలో మండలంలోని పంచాయతీ కార్మికులు ఉన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికులపై ప్రభుత్వాల నిర్లక్ష్యం

- పంచాయితీ సిబ్బందిపై వేధింపులు ఆపాలి
- కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

నవ తెలంగాణ మిరు దొడ్డి

గ్రామాల్లో ప్రజల ఆరోగ్యం కాపాడడానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నారు. గ్రామస్థాయి అధికారులు, వలంటీర్ల సహాయంతో ఆరోగ్యం పరిశుభ్రం స్వచ్ఛ గ్రామం ఏర్పడడానికి ఎంతగానో దోహదపడుతున్నారు. గ్రామీణస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు కార్మికులతో కలిసి గ్రామాన్ని ప్రతిరోజు పరిశుభ్రంగా ఉంచుతున్నారు. ప్రజల ఆరోగ్యం కాపాడడానికి గ్రామపంచాయతీ కార్మికులు నిరంతరం పనిచేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మాత్రం గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు పనికి తగిన వేతనం ఇవ్వకుండా చేతులు దులిపేసుకుంటోంది. జీఓ 60 ప్రకారం వేతనాలు పెంచాలని కోరుతున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. పంచాయతీ కార్మికుల్లో పేద, బడుగు బహీనవర్గాలకు చెందిన వారే అధికం. రోజూ చెత్తాచెదారం, ప్రజలు, జంతువుల మలం, కుళ్లిపోయిన జంతువుల కళేబరాలను తొలగిస్తూ నిత్యం ఆరోగ్యాలు కాపాడేందుకు చేస్తున్న సేవలు ఎనలేనివి. సిద్దిపేట జిల్లాలో 499 గ్రామాల్లో సుమారు 3 వేల మంది గ్రామపంచాయతీ కార్మికులు పని చేస్తున్నారు. గ్రామంలో పనిచేస్తున్న పంచాయతీ కార్మికులకు ప్రభుత్వం రూ.8,500 అందిస్తుంది. గ్రామ పంచాయతీలలో సిబ్బందిని సర్పంచులు అదనంగా పెట్టుకొని ఒకరి వేతనాన్ని ఇద్దరికీ ఇస్తూ వెట్టిచాకిరీ చేయించుకుంటున్నారు. గ్రామానికి కనీసం కారోబార్ వాటర్ మెన్ సఫాయి లైన్మెన్ వంటి వారు గ్రామపంచాయతీలో తప్పనిసరి. ఎవరి పనులు వారు నిర్వహించేలా ప్రభుత్వం కృషి చేయాలి. సిద్దిపేట జిల్లాలో మాత్రం కొన్ని గ్రామపంచాయతీలో కారోబార్, వాటర్ మెన్, లైన్మెన్లు ఒకరు సఫాయి టక్టర్ డ్రైవర్లు ఒకరితో కాలం కడుతున్నారు. గ్రామాల్లో సరైన సఫాయి కార్మికులు గ్రామపంచాయతీకి లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వం పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేసి వారికి ప్రత్యేక బడ్జెట్ను కేటాయించి సరిపడా వేతనాన్ని అమలు చేయాలి. ఉద్యోగ భద్రత కల్పించి రాజకీయ వేధింపులను నివారించాలి. కారోబార్‌గా విధులు నిర్వహిస్తున్న వారిని బిల్ కలెక్టర్ సహాయ కార్యదర్శులుగా నియమించాలి. ప్రమాదవశాత్తు ఎవరైనా విధులు నిర్వహిస్తూ మృతి చెందిన వారికి ప్రభుత్వమే రూ.10 లక్షల నష్టపరిహారం ఇవ్వాలి. జీవో నెంబర్ 51ని సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి పాత కేటగిరీని విధానాన్ని యధావిధిగా కొనసాగించాలి. ప్రమాదవశాత్తు మరణించిన



కార్మికునికి దహన సంస్కారాల కోసం ప్రభుత్వమే రూ.30 వేలు వారి కుటుంబానికి అందించాలి. కార్మికులకు ఎనిమిది గంటల పని దినాన్ని అమలు చేసి వారానికి ఒకరోజు సెలవు ప్రకటించాలి. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడలు రద్దుచేసి కార్మికుల చట్టాలను అమలు చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. కార్మికులకు ఇవ్వాల్సిన జీవోలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయకుండా జీవోలు ఇచ్చినట్టే ఇచ్చి అమలు చేయడంలో నిర్లక్ష్యం వహించడం కార్మికులకు శాపంగా మారింది. ఉన్నత అధికారులు కార్మికులపై చొరవ తీసుకొని కార్మికుల హక్కులను కాపాడే విధంగా కృషి చేయాలి.

**కార్మికులతో వెట్టి**



ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులతో ప్రతిరోజు వెట్టిచాకిరీ చేయించుకుంటోంది. వారికి సరిపడా వేతనాలు ఇవ్వడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. ప్రభుత్వాలు కార్మిక చట్టాలను అమలు చేయకుండా జీవోల పేరుతో కాలయాపన చేస్తున్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు ప్రత్యేక బడ్జెట్ను కేటాయించి పనికి తగిన వేతనాన్ని అందించాలి. ఒక కార్మికుడికి వచ్చే రూ.8,500 ఇద్దరు కార్మికులకు ఇచ్చి వారితో వెట్టిచాకిరీ చేయించుకుంటున్నారు.

**- కాముని గోపాలస్వామి, సిఐటియు జిల్లా కార్యదర్శి**

**కార్మికుల సమస్యలు పరిష్కరించాలి**



పంచాయతీ కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా, గుర్తింపు కార్డును అందించాలి. కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలి. రాజకీయ వేధింపులు నివారించాలి. కేంద్ర బిజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేసి వారికి అన్ని కార్మిక చట్టాలను అమలు చేయాలి. గ్రామపంచాయతీలో ట్రాక్టర్ డ్రైవర్ మరియు హెల్పర్ లైన్మెన్‌లను అనుభవం కలిగిన వారిని మాత్రమే నియమించాలి.

**- గోద్దుబర్ల భాస్కర్. సిఐటియు జిల్లా కోశాధికారి**

**ప్రభుత్వం స్పందించాలి**

ప్రతిరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు గ్రామంలో మురికి కాలువలు, వీధిలైట్లు వాటర్ అన్ని పనులు చెబుతున్నాం. గ్రామ పంచాయతీకి సరిపడా కార్మికులను ప్రత్యేకంగా నియమించాలి. సంవత్సరానికి మూడు జతల యూనిఫాం, చెప్పులు, సబ్బులు, నూనెలు అందించాలి. వారానికొక రోజు సెలవు ప్రకటించాలి. పని గంటలను తగ్గించాలి. కారోబార్లను బిల్ కలెక్టర్‌గా నియమించి వారికి కనీస వేతనం ఇవ్వాలి.

**- సురేందర్ పంచాయతీ కార్మికుడు, కొండాపూర్**


## అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లో చేరికలు



అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్

నవతెలంగాణ రాయి కోడ్

అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీ నుండి టీఆర్ఎస్ పార్టీలోకి వస్తున్నారని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. ఆదివారం ఆయన నివాసంలో రాయకోడ్ మండలంలోని మాటూరు గ్రామానికి చెందిన ఎక్స్ ఎంపిటిసి చంద్రయ్య, సిద్దన్న పటేల్, హనుమన్న పాటిల్, పీరయ్య, వడ్ల బాబన్న ,వీరారెడ్డి, ప్రియాకతఅలీ, తెలుగు రాజు తదితరులు బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్రావు అధ్యక్షతన రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బసవరాజు పటేల్ ,మాజీ డిసిఎంహెచ్ చైర్మన్ సిద్ధన్న పాటిల్, టిఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి శంకర్, సర్పంచులు ప్రవీణ్, శంకర్, ఎంపిటిసిలు పండరి గ్రామ పార్టీ అధ్యక్షులు గాలి బ్, సిద్దారెడ్డి, రైతు అర్డినేటర్ బాబు సాబ్, నాయకులు బద్వేషమా, తిప్పన, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 2 సంగారెడ్డి

సోమవారం 10 జులై 2023


## పస్క పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యే జగ్గారెడ్డి



నవతెలంగాణ- కొండాపూర్

మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామంలో ఘనంగా పస్క పండుగ సంబరాలు జరిగాయి. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జగ్గారెడ్డి హాజరయ్యారు. గ్రామస్తులు ఆయనను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అనిల్, సి ఎస్ ఐ చర్చ్ కమిటీ మెంబర్స్ ఎర్రోళ్ల ప్రవీణ్ కుమార్, కందుకూరి దేవయ్య, పేట దేవయ్య, తొగర్ పల్లి మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

## మఠం భిక్షపతికి ఘన సన్మానం



నవతెలంగాణ పుల్కల్

ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన జాగృతి రాష్ట్ర కార్యదర్శి అయినా మఠం భిక్షపతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించడంతో ఆదివారం పుల్కల్ మండల బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు బేకరీ విష్ణయ్య ఆయన నివాసానికి వెళ్లి శాలువా పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్‌ను కలిసిన భూపాల్‌రెడ్డి



నవతెలంగాణ రామచంద్రాపురం

తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్‌గా నియమితులైన మాజీ ఎమ్మెల్సీ వెన్నవరం భూపాల్‌రెడ్డి సీఎం కేసీఆర్‌ను, మంత్రి హరీష్‌రావును మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. తన మీద నమ్మకంతో ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్‌గా నియమించినందుకు ధన్యవాదాలు తెలిపారు. . భారతి నగర్ కార్పొరేటర్ సింధు ముఖ్యమంత్రిని కలిశారు.

## ఒకేసారి రూ.లక్ష రుణమాఫీ చేయాలి



నవతెలంగాణ - కొండాపూర్

రైతులకు కొత్త రుణాలు వెంటనే ఇవ్వాలి. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంట రుణాలు ఇవ్వాలి. ఒకేసారి రూ.లక్ష రైతు రుణమాఫీ చేయాలి' అని డిమాండ్ చేస్తూ మండలంలోని మునిదేవునిపల్లి గ్రామంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే రాజయ్య ఆధ్వర్యంలో ఆదివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతు రుణమాఫీ చేయకపోవడంతో రైతులు అప్పులపాలవుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా సీఎం కేసీఆర్ వెంటనే స్పందించి లక్ష లోపు రుణాలు మాఫీ చేసి కొత్త రుణాలు ఇవ్వాలని, వ్యవసాయ పనిముట్లు, విత్తనాలు, ఎరువులు సబ్సిడీపై అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు గోపాల్, రైతు సంఘం మండల నాయకులు నర్సింలు, లక్ష్మయ్య, చంద్రయ్య, రాములు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి ఆలయానికి విరాళం



నవతెలంగాణ- సదాశివపేట

సదాశివపట మండలం మాచిరెడ్డిపల్లి గ్రామంలో పునర్నిర్మాణం చేపడుతున్న శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవాలయానికి రూ.25 వేల విరాళం ప్రకటించారు సంగారెడ్డి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆత్మకూర్ నాగేష్. కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ మాజీ సర్పంచ్ సంగన్న, బి. ఆర్.స్ పార్టీ నాయకులు శ్రీకర్ రెడ్డి, శ్రీశైలం పాల్గొన్నారు.

## సీఐకి ఘన సన్మానం



నవతెలంగాణ ఐడిఏ బొల్లారం

బొల్లారం మున్సిపాలిటీ నూతన సీఐగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన నాయిమొద్దీన్‌ను బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. మున్సిపాలిటీలో శాంతి భద్రతల పరిరక్షణకు తమ సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. కౌన్సిలర్ గోపాలమ్మ గారు, స్థానిక నాయకులు సంపత్ రెడ్డి , శ్రీధర్ రెడ్డి , బి.ఆర్.టి.యు రాష్ట్ర నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి, రాజ్ గోపాల్(బొల్లారం మున్సిపల్ బి.ఆర్.ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు), చక్రపాణి(బొల్లారం మున్సిపల్ బి.ఆర్.ఎస్ పార్టీ బి.సి సెల్ అధ్యక్షులు), వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు



నవ తెలంగాణ - న్యా ల్ కల్

జహీరాబాద్ ఎమ్మెల్యే కె.మానిక్‌రావు జన్మదినం సందర్భంగా గంగావార్ చౌరస్తాలో బిఆర్ఎస్ నాయకులు అభిమానులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కట్ చేశారు. బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్, రాజ్ కుమార్, శరణప్ప తదితరులు ఉన్నారు.

## ఘనంగా వీరాంజనేయ స్వామి వార్షికోత్సవం

నవతెలంగాణ రామచంద్రాపురం

పటాన్చెరువు నియోజకవర్గంలోని బండ్లగూడ గ్రామంలో గల వీరాంజనేయ స్వామి దేవాలయంలో వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర బిజెపి సీనియర్ నాయకులు దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జి అంజిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా ఆలయ కమిటీ సభ్యులు అంజిరెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ కమిటీ అధ్యక్షులు రామిరెడ్డి మరియు కమిటీ సభ్యులు నరసింహ, శంకర్, సల్మాన్, దత్తు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల కోసం పనిచేయని ప్రభుత్వాలెందుకు?

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.మల్లిఖార్జున్, భూపాల్







నవతెలంగాణ- మెదక్

రాష్ట్రంలోని ఆయా కంపెనీల్లో పనిచేస్తున్న కార్మికుల బతుకులు పశువుల కంటే హీనంగా ఉన్నాయని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.మల్లిఖార్జున్, భూపాల్ అన్నారు. కార్మికుల కనీస వేతన చట్టాన్ని సవరించి రూ.26 వేతనం ఇవ్వాలనే డిమాండ్‌తో ఈనెల 4న రంగారెడ్డి జిల్లా కాటేదాన్ నుంచి ప్రారంభమైన సీఐటీయూ జీపుజాత రంగారెడ్డి, హైదరాబాద్, సంగారెడ్డి జిల్లాలు పూర్తిచేసుకుని ఆదివారం మెదక్ జిల్లాకు చేరుకుంది. రాష్ట్రంలోని ఆయా కంపెనీలలో పని చేస్తున్న కార్మికుల దయనీయ పరిస్థితులను మెదక్ జిల్లా మాసాయిపేటలో విలేకరుల సమావేశంలో వివరించారు. రాష్ట్రంలో కనీస వేతన చట్టాన్ని సవరించిన పరిస్థితి లేదన్నారు. కార్మికుల కనీస వేతనాలు సవరించాలని, కనీస వేతన సవరణ చేయకపోవడం వలన పెట్టుబడిదారులు కోట్ల లాభాలను ఆర్జిస్తున్నట్లు తెలిపారు. 30 వేల పరిశ్రమల్లో 16 లక్షల మందికి ఉద్యోగాలు వచ్చాయని పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ చెప్పడం హాస్యాస్పదమన్నారు. ఆయా పరిశ్రమల్లో తెలంగాణ బిడ్డలకు ఎక్కడ ఉద్యోగాలు రాలేవన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కార్మిక వర్గ ప్రయోజనాల కోసం ఆలోచించి వేతనాలు పెంచితే ప్రభుత్వానికి మేలు జరిగే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో సిఐటియూ మెదక్ జిల్లా అధ్యక్షుడు మహేందర్, జిల్లా ఉపాధ్యక్షుడు ఏ. మల్లేశం తదితరులు ఉన్నారు.

**నవతెలంగాణ ఐడిఏ బొల్లారం:** కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 14వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయల వద్ద ధర్నాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని సీఐటీయూ రాష్ట్ర నాయకులు భూపాల్, మల్లికార్జున్ తెలిపారు. బొల్లారంలోని గాంధీ విగ్రహం దగ్గర సీఐటియు ఆధ్వర్యంలో సభ నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే రాజయ్య నాయకులు మధుసూదన్ రెడ్డి శ్రీనివాస్ సురేందర్ రెడ్డి లక్క జితిన్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక ఉద్యమనేత చిదంబరానికి నివాళి



నవతెలంగాణ - పటాన్ చెరు

పర్యావరణ హితం కోసం తన వంతు కృషి చేసిన సామాజిక ఉద్యమ నేత చిదంబరం వర్ధంతిని కంజ్యూమర్ ఫోరం జిల్లా అధ్యక్షుడు రుద్రారం శంకర్ ఆధ్వర్యంలో ఆదివారం పటాన్‌చెరు పట్టణంలోని అంబే ద్కర్ విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించా రు. జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, బి ఆర్ ఎస్ నాయకులు మధుసూదన్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ కుమార్ గౌడ్, జర్నలిస్టులు, వివిధ ప్రజా సంఘాలు ఆయనకు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు చిదంబరం గొప్ప సామాజిక వేత్త,ఉద్యమకారుడు, పర్యావరణవేత్త, మానవతా దృక్పథం కలిగిన మనసున్న సామాజిక ఉద్యమకారుడని కొనియాడారు. ప్రజల మేలు కొరకు, పర్యావరణ హితం కోసం ఆయన ఎంత వరకైన వెళ్లగలిగే వారని ముఖ్యంగా పటాన్ చెరు పారిశ్రామిక వార్డు లోని కాలుష్యం పై అలుపెరుగని పోరాటం చేశారని అన్నారు.

## కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు కలిసికట్టుగా పని చేయాలి



నవతెలంగాణ రామచంద్రాపురం

కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు కలిసికట్టుగా పని చేయాలని కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ నేషనల్ సెక్రటరీ శ్రవణ్ రావు అన్నారు. రామచంద్రాపురం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పటాన్‌చెరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సమావేశం నిర్వహించారు. ఐవైసీ ఆఫ్ ట్రైనింగ్, డోర్ టు డోర్ కాంపెనింగ్ సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి పట్టణ స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అనంతరం కరపత్రాలను విడుదల చేశారు. యూత్ కాంగ్రెస్ సంగారెడ్డి జిల్లా ఇంచార్జి తరుణ్ గౌడ్, సంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఉదయ్, యూత్ కాంగ్రెస్ సెక్రటరీ శ్రీకాంత్ రెడ్డి, పటాన్ చెరు యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ నరేష్ యాదవ్, టౌన్ ప్రెసిడెంట్స్ ఈశ్వర్ సింగ్, శ్రీనివాస్ మైనారిటీ ప్రెసిడెంట్ హబీబ్ జాని, శ్రీరాములు, యూత్ కాంగ్రెస్ సభ్యులు మహేష్, శ్రీకాంత్, సుధాకర్, సంపత్, మల్లేష్, అశోక్ పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే మాణిక్యరావు జన్మదిన వేడుకలు



నవతెలంగాణ జహీరాబాద్

జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం లింగాయత్ సమాజ్ భవనంలో లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ సిడిసి చైర్మన్ ఉమాకాంత్ పాటిల్ ఆత్మ కమిటీ చైర్మన్ పెంటారెడ్డి లతోపాటు లింగాయత్ సమాజ్ అధ్యక్ష కార్యదర్శులు ఆర్ సుభాష్ లు ఎమ్మెల్యే మాణిక్యరావుకు షాలు కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ అధికారులు వివిధ సంఘాల నాయకులు అభిమానులు ఆయన అనుచరులు పెద్ద సంఖ్యలో ఉదయం నుండి పూలు శాలువలతో క్యాంపు కార్యాలయానికి వచ్చి కేక్లు కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు మాజీ జెడ్పిటిసి మాణిక్యమ్మ, మంజుల వెంకట్, సరస్వతి రెడ్డి ,మంజుల కౌలాస్, రమాదేవి , మాజీ కౌన్సిలర్ లు, మాజీ మున్సిపల్ చైర్మన్‌లు పాల్గొన్నారు.

## ఎంపీఆర్ రిఫ్రాక్టరీస్ పరిశ్రమ వ్యర్థాల పారబోత

- పీసీబీ అధికారులకు ఫిర్యాదు





నవతెలంగాణ ఐడిఏ బొల్లారం

బొల్లారం పారిశ్రామిక వాడలోని ఎంపీఆర్ రిఫ్రాక్టరీస్ లిమిటెడ్ పరిశ్రమ వ్యర్థాలను ఆదివారం రోడ్డు పక్కన టిప్పర్‌లలో తరలించి పారబోశారు. స్థానికులు కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు ఫిర్యాదు చేయడంతో వారు పరిశ్రమ వద్దకు చేరుకొని గేటు తీయమని అన్నారు. ఆదివారం సెలవు దినం మీరెందుకు వచ్చారంటూ సోమవారం రండి అని చెప్పి పిసిబి అధికారులను లోపలికి అనుమతించలేదు. దీంతో పీసీబీ అధికారులు తమకు స్థానికుల నుండి ఫిర్యాదు వచ్చిందని మీరు లోపలికి అనుమతిస్తే పరిశ్రమ లోపలికి వెళ్ళి శాంపిల్స్ సేకరించి ఉన్నతాధికారుల దృష్టికి తేవాలని కోరినా వారిని అనుమతించలేదు. ఎక్కడైతే రోడ్డు పక్కన వ్యర్థాలు పారబోశారో ఆ వ్యర్థాలను తిరిగి పరిశ్రమకు తరలించాలని పరిశ్రమ సిబ్బందికి చెప్పారు. ఎక్కడబడితే అక్కడ వ్యర్థాలు పారిబోత పట్టించుకోని అధికారులు బొల్లారంలో ఆయా పరిశ్రమలు పారిశ్రామిక వ్యర్థాలను రాంకీ తరలించాల్సి ఉండగా వ్యయప్రయాసలు కావడంతో స్థానికలకు చెత్త తరలించేందుకు కాంట్రాక్టులు ఇస్తుండడంతో ఎక్కడబడితే అక్కడ వేదాలు పారబోస్తూ పర్యావరణానికి పెనుముప్పు చేస్తున్నారు ఇప్పటికైనా మునిసిపల్, పీసీబీ అధికారులు స్పందించి వ్యర్థాల పారబోతున్న పరిశ్రమ లపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## వీరశైవ లింగాయత్ సంక్షేమానికి కృషి: ఎమ్మెల్యే మాణిక్‌రావు



నవ తెలంగాణ జహీరాబాద్

వీరశైవ లింగాయత్‌లు చేపడుతున్న ప్రతీ కార్యక్రమానికి తాను అన్ని విధాలా అండగా ఉంటానని ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు. ఆదివారం స్థానిక బసవ మండపంలో వీర శైవ లింగాయత్ ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో పదో తరగతి, ఇంటర్మీడియట్‌లో మంచి మార్కులు సాధించిన వీరశైవ లింగాయత్ విద్యార్థులకు ప్రశంసాపత్రాలతో పాటు సన్మానం చేశారు. పట్టణంలో వీరశైవ లింగాయత్‌ల జనాభా పెరిగినందున శాంతినగర్ హౌసింగ్‌బోర్డ్‌లో ప్రార్ధన నిమిత్తం స్థలం కేటాయించాలని డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ విజ్ఞప్తి చేశారు. అధికారులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటానని ఎమ్మెల్యే తెలిపారు. డీఎస్పీ వి.రఘు మాట్లాడుతూ జహీరాబాద్ పట్టణంలో అన్ని వర్గాలవారు శాంతియుతంగా అభివృద్ధికి కృషి చేయడం హర్షణీయమన్నారు. సీడీసీ చైర్మన్ ఉమాకాంత్ పాటిల్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం లింగాయత్‌ల సంక్షేమానికి ఎన్నో కార్యక్రమాలను చేపడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ కమిషన్ సభ్యులు సుప్రీత్ పాటిల్, సంఘం అధ్యక్ష కార్యదర్శులు బసవరాజ్ ప్రసాద్ అశోక్ చంద్ర వినయ్ కుమార్ పాటిల్ మాధవి రాజు షట్కర్ ఆర్ సుభాష్, వీరశైవ లింగాయత్ సంక్షేమ సంఘం అధ్యక్షులు నాగేశ్వర్, ఉపాధ్యక్షులు శాంతకుమార్, కార్యదర్శి విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. పదవ తరగతి ఇంటర్మీడియట్ నందు ఉత్తమ మార్కులు సంపాదించినటువంటి విద్యార్థిని విద్యార్థులకు మెమొంటును పూలమాలలు సెలవులతో ఎమ్మెల్యే మాణికరావు ఘనంగా సన్మానించారు. అనంతరం మాణిక్యరావు జన్మదినం సందర్భంగా వీరశైవ లింగాయత్ సమాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక తినిపించే జన్మదిన సంబరాలను జరిపారు.

# ఘనంగా ఆషాడ మాసం బోనాల పండుగ









నవతెలంగాణ పుల్కల్

ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని ఆదివారం పుల్కల్ మండల కేంద్రంలో కుల మతాలు, పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు గ్రామ పొలిమేరలో ఉన్న పోచమ్మ దేవాలయం వరకు బోనాలను ఊరేగించారు. అనంతరం భక్తిశ్రద్ధలతో నైవేద్యం సమర్పించి పూజలు చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దప్పురి .శ్రావణ్ కుమార్. ఉప సర్పంచ్ .కల్లపల్లి .నర్సింలు .ఎంపీటీసీ శ్రీనివాస్ చారి అన్ని రాజకీయ పార్టీల నాయకులు గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

నవతెలంగాణ జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలో ఆషాడం బోనాలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం జహీరాబాద్ పట్టణంలోని ప్రధానంగా గడి ప్రాంతంలో ఉన్నటువంటి మందిరంలో నిర్వహించిన బోనాల పండుగ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మాణికరావు, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ నాయకులు వై.నరోత్తం గడి వీధిలో ఉరడమ్మ తల్లిని దర్శించుకున్నారు . ఆర్యనగర్ లో జరిగిన ఆర్యకటిక సంఘం ఆధ్వర్యంలో జరిగిన బోనాల ఉత్సవాలలో,రాచన్నపేట్ లో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జరిగిన బోనాల ఉత్సవాలలో పాల్గొన్నారు,ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ పెంటారెడ్డి .సి డి సి చైర్మన్ మాకాంత్ పాటిల్, శ్రీకాంత్ రెడ్డి, శ్రీకాంత్,రంగాఅరుణ్,భాస్కర్,జగన్,సంతోష్,రాజు,చెంగల్ జైపాల్,ఆనంద్, కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ జహీరాబాద్

జహీరాబాద్‌లో ఆదివారం ఘనంగా బోనాల ఊరేగింపు నిర్వహించారు. జహీరాబాద్ పట్టణం లోని గడి వీధిలో ప్రతి ఏడాది నిర్వహించే ఉరడమ్మ బోనాల ఉత్సవాలలో శాసనసభ్యులు కొనింటి మాణిక్‌రావు, రాష్ట్ర ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్, ఉమ్మడి మెదక్ జిల్లా డిఎస్ఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్ గర్లో కలిసి బోనం సమర్పించి పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో శాలువా పూలమాల తో సన్మానించి, కేక్ కట్ చేసి నాయకులు, కమిటీ సభ్యులతో కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. కార్యక్రమంలో సీడీసీ చైర్మెన్ ఉమాకాంత్ పాటిల్, ఆత్మ కమిటీ చైర్మన్ పెంట రెడ్డీ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండప్ప, మాజీ మున్సిపల్ చైర్మన్ మహంకల్ సుభాష్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధానకార్యదర్శి శ్రీకాంత్ రెడ్డీ, బిఆర్ఎస్ పార్టీ మోగుడంపల్లి మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మోగుడంపల్లి మండల మాజీ అధ్యక్షులు నారాయణ యాదవ్, సీనియర్ నాయకులు వైజ్యనాత్, వెంకటేశం, నర్సింహ గౌడ్, ప్రభు పటేల్, మాజీ కౌన్సిలర్ లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ జోగిపేట

ఆందోలు జోగిపేట మున్సిపల్ పరిధిలోని గంగపుత్ర సంగం, 13వ వార్డు, మల్లన్న కాలనీ లో ఆదివారం ఆషాడమాస బోనాలు నిర్వహించారు. గంగమ్మ తల్లికి బోనాల కార్యక్రమం లో అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా వార్డుల్లో బోనాలను పోచమ్మ దేవాలయం వరకు ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి సమర్పించారు. కార్యక్రమములో రాష్ట్ర మార్కెడ్ డైరెక్టర్ ఎస్.జగన్ మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గూడెం మల్లయ్య, వైస్ చైర్మన్ ప్రవీణ్‌కుమార్, కౌన్సిలర్ రంగా సురేష్, ఉలువల మాధవి వెంకటేశం, కొరబోయిన నాగరాజు, కోఆప్షన్ సభ్యులు అల్లే శ్రీకాంత్,బీఆర్ఎస్ నాయకులు చాపల వెంకటేశం, పులుగు గోపి, అనిల్, బిజెపి నాయకులు రాజ్యలక్ష్మి అశోక్, కాలనీవాసులు యాదగిరి, ధశరథ్, సత్యం, శేఖర్, డైరెక్టర్ నాగరాజు, జోగయ్య , యాధగిరి, మహిళలు పాల్గొన్నారు.

## భిక్షపతిని సన్మానించిన జోగిపేట కౌన్సిలర్లు



నవతెలంగాణ జోగిపేట

తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్‌గా భిక్షపతిని ప్రభుత్వం నియమించడంతో ఆదివారం జోగిపేట మున్సిపల్ కౌన్సిలర్లు ఆయనను కలిసి శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. సంగారెడ్డి లోని ఆయన నివాసానికి వెళ్లి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. జోగిపేట మున్సిపల్ కౌన్సిలర్లు కొరబోయిన నాగరాజు, దుర్గేష్, చందర్, బీఆర్ఎస్ నాయకులు సత్యం, లక్ష్మణ్, నాగరత్నం గౌడ్, రవీంద్ర గౌడ్, సంతోష్, షకీల్, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం



నవ తెలంగాణ హత్నూర

హత్నూర మండలంలోని కాసాల 12వార్డులో నిర్మిస్తున్న పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. స్థానికులు చుట్టుపక్కల గ్రామ ప్రజలు పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. మాజీ సర్పంచ్ పూసల వెంకటమ్మ సత్యనారాయణ గౌడ్ గృహం నుండి ఒగ్గు డప్పు కళాకారులతో విగ్రహాలను ఘట్టమును ఊరేగింపగా విగ్రహ ప్రతిష్టాపన వరకు తీసుకువచ్చి ధూప దీప నైవేద్యాలతో ప్రత్యేక హోమం నిర్వహించి విగ్రహ ప్రతిష్ట చేయడం జరిగింది అనంతరం కాలనీలో ఉన్న ప్రతి కుటుంబానికి సహపంకి భోజనాలు ఏర్పరచడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపిపి వావిలాల నర్సిములు, సర్పచుల ఫోరమ్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ,, స్థానిక సర్పంచ్ రాణి రామచంద్ర రెడ్డి ఎంపీటీసీ సభ్యులు బైసాని విజయలక్ష్మి వెంకటేశం గుప్తా,శ్రీనివాస్ రెడ్డి,బక్క రవి,ప్రభాకర్, డైరెక్టర్ వెంకటేష్ గౌడ్, ఆశిరెడ్డి,నర్సింహారెడ్డి, కృష్ణారెడ్డి, సుధీర్ రెడ్డి, సుధీర్ రెడ్డి కొండగౌడ్, భిక్షపతి,మల్లేష్, పాపయ్య, గోపాల్, పెంటయ్య, సందీప్ రెడ్డి, (సన్నీ), అంజనేయులు, పార్థివ రెడ్డి కేఎస్ఆర్ కాలనీవాసులు పాల్గొన్నారు.

## నేడు పటాన్‌చెరు పారిశ్రామిక వాడకు మంత్రి రాక



నవ తెలంగాణ - పటాన్ చెరు

పటాన్‌చెరు పట్టణంలో సోమవారం పలు అభివృద్ధి కార్యక్రమాలు, శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాలలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ముఖ్య అతిథిగా పాల్గొనబోతున్నట్లు పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు.పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవ శంకుస్థాపనల ఏర్పాట్లను ఆదివారం అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతు సోమవారం ఉదయం 08:30 గంటలకు పటాన్ చెరు పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్రీడమ్ పార్క్ ప్రారంభోత్సవం, 08:45 నిమిషాలకు వార్డు కార్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన, 09:00 గంటలకు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నూతన భవనం ప్రారంభోత్సవం, 09:15 నిమిషాలకు డిసిసిబి బ్యాంకు నూతన భవనాన్ని మంత్రి చేతుల మీదుగా ప్రారంభించబోతున్నట్లు తెలిపారు. అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## రైతంగ సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ- కొండాపూర్

రైతు సమస్యలను పరిష్కరించాలి. గిట్టుబాటు ధర, ఎరువులు, యూరియా ఉచితంగా సరఫరా చేయాలి' అని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కూరాకుల రాజయ్య డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వలన రైతంగం చాలా సమస్యలను ఎదుర్కొంటుందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నల్ల చట్టాలను తేవాలని చూస్తోందన్నారు. వ్యవసాయాన్ని కార్పొరేట్ చేయాలని బహుళజాతి సంస్థలకు అప్పగించాలని కుట్ర చేస్తోందన్నారు.

## ఘనంగా పస్క పండుగ

నవ తెలంగాణ హత్నూర

మండలంలోని కాసాల గ్రామంలో క్రైస్తవులు పిల్లాపాపలతో గ్రామ శివారులోని పంట పొలాల మధ్య వంవావార్పు చేసుకుని ఘనంగా పస్క పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా రెవరెండ్ జైపాల్ గురువులు మాట్లాడారు. ఫాస్ట్ స్టేట్ కమిటీ మెంబర్లు పాముల,భాస్కర్ సాకలి సుభాష్,సంఘ పెద్దలు పెండా యేసురత్నం,గూడెపు లక్ష్మణ్, శంకరయ్య, భాస్కర్, బేకరీ యాదగిరి పాల్గొన్నారు

## ఘనంగా ఎమ్మెల్యే సీతక్క జన్మదిన వేడుకలు

నవ తెలంగాణ -గజ్వేల్

ములుగు ఎమ్మెల్యే సీతాక్క జన్మదిన సందర్భంగా గజ్వేల్ మున్సిపల్ పరిధిలో ప్రేజ్ఞాపూర్ ఆశ జ్యోతి లో సీతాక్క జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కేకు కట్ చేసి పండ్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమం అక్కారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ మంద రవి, పంజా మల్లేశం, మంద ప్రశాంత్, యూత్ అధ్యక్షుడు భాను, సురేష్, సతీష్, భాను, నాగరాజు, వంశీ, కిరణ్, యాదగిరి పాలుగురునేతలు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్‌ను కలిసిన అనుఫ్


**నవతెలంగాణ- గజ్వేల్:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఆదివారం సికింద్రాబాద్‌లో మహంకాళి ఉత్సవాలు భాగంగా తెలంగాణ అసెంబ్లీ ఉప సభాపతి పద్మారావు ఇంటికి వచ్చిన ముఖ్యమంత్రిని గజ్వేల్ పట్టణానికి చెందిన గాడి పల్లి అనూఫ్ కలిశారు. గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్ తనయుడు గా ముఖ్యమంత్రికి ఉప సభాపతి పద్మారావు పరిచయం చేయించారు.


## ఘనంగా పెద్దమ్మ బోనాల జాతర

నవతెలంగాణ వర్గల్

మండలంలోని మీనాజీపేట్ గ్రామంలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని పెద్దమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవాల సందర్భంగా ముదిరాజ్ సామాజికవర్గం వారు బోనాలను డప్పు చప్పుళ్లతో ఊరేగింపుగా తీసుకెళ్ళి గ్రామ దేవతలకు సమర్పించారు. సకాలంలో వర్షాలు పడి పంటలు భాగ పండాలని, గ్రామాన్ని చల్లగా చూడాలని దేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు.

## మొన్న కాంగ్రెస్, నిన్న బీఆర్ఎస్‌లోకి





నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని చేబర్తి గ్రామానికి చెందిన 10 యువకులు డిసిసి అధ్యక్షులు తూంకూంట నర్సిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ మర్కుక్ మండల ఉపాధ్యక్షులు ర్యాకం యాదగిరి ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆదివారం అదే 10 మంది యువకులు చేబర్తి సర్పంచ్ ఆశోక్ ఆధ్వర్యంలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీలో చేశారు.యువకులకు ఏర చూపి ప్రలోభాలు గురి చేసి రాజకీయ అధిపత్యం కోసమేఈ రాజకీయ చేరికలు.

## బాధిత కుటుంబాలను పరామర్శ

నవతెలంగాణ దుబ్బాక రూరల్

ఇటీవల దుబ్బాక మండల పరిధిలోని రామక్కపేటలో అనారోగ్యంతో మృతి చెందిన సిద్దుల పుల్లయ్య, బరిగె సత్తయ్య కుటుంబాన్ని ఆదివారం దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసి అండగా ఉంటామని భరోసా కల్పించారు. కాంగ్రెస్ నాయకులు అనంతుల శ్రీనివాస్, ఉషయ్య గారి రాజి రెడ్డి తదితులున్నారు.

## డ్రైవింగ్ లైసెన్స్ కోసం 13 వరకు అవకాశం

నవతెలంగాణ- దుబ్బాక

నియోజకవర్గంలోని 18 ఏళ్ళ పైబడిన ప్రతి ఒక్కరికి 2,3,4 వీలర్ ఉచిత లైసెన్సుల కోసం ఈనెల 13 వరకు అవకాశం ఉందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని టీజీవిపి రాష్ట్ర కార్యదర్శి,బిఆర్ఎస్ యువజన నాయకులు ఇస్తారిగల్ల చరణ్ తేజ కోరారు.దుబ్బాక పురపాలిక కేంద్రంలోని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఉచిత లైసెన్సుల కోసం దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు.ఎంపీ ప్రభాకర్ రెడ్డి సహకారంతో నిర్వహిస్తున్న ఉచిత లైసెన్సుల శిబిరానికి అనూహ్య స్పందన వస్తుందన్నారు. నేటి వరకు 8272 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని తెలిపారు.లైసెన్స్ పొందగోరు అభ్యర్థులు ఆధార్,పాన్,ఓటర్ కార్డు,ఎస్ఎస్ సి మెమో,బర్త్ సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలు,2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలను తమ వెంట తెచ్చుకోవాలని సూచించారు.

నవ తెలంగాణ రాయపోల్

దుబ్బాక నియోజకవర్గంలోని 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులకు మెదక్ పార్లమెంట్ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి సహకారంతో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ అందజేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని బీఆర్ఎస్ రాష్ట్ర యువజన విభాగం నాయకులు రాజిరెడ్డి అన్నారు.

## కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

**నవ తెలంగాణ మిరుదొడ్డి :** తెలంగాణ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం అని కాంగ్రెస్ మిరుదొడ్డి మండల అధ్యక్షుడు మద్దెల రాజేశం అన్నారు. ఆదివారం మిరుదొడ్డిలో కాంగ్రెస్ పార్టీ మండల కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రభుత్వ వైఫల్యాలను ఇంటింటికీ చేరవేస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ కమిటీలను ఏర్పాటు చేసి దుబ్బాక గడ్డపై కాంగ్రెస్ జెండాను ఎగురవేసే దిశగా పాటుపడాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ఎంతగానో కృషి చేసిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు హర్షత్ , కార్యవర్గ సభ్యులు సారంగ సురేష్, మద్దెల సుదర్శన్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నేరంల భూమా గౌడ్, మద్దెల మహేష్, మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


## అంగన్వాడి గుడ్లకు ప్రత్యేక ముద్ర



**కేంద్రాల నుంచి పక్కదారి పట్టకుండా చర్యలు : ఐసిడిఎస్ సూపర్వైజర్ వరలక్ష్మి**

**నవతెలంగాణ-వెల్దుర్తి :** అంగన్వాడి కేంద్రాలకు వచ్చే చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు, సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని లక్ష్యంతో అంగన్వాడి కేంద్రం ద్వారా ప్రభుత్వం నెలనెల కోడిగుడ్లు ఇతర పౌష్టికాహారం సరుకులు పంపిణీ చేస్తుంది. అయితే అంగన్వాడి కేంద్రాలకు అందించే కోడిగుడ్లు పక్కదారి పడుతున్నాయనే ఆరోపణలు తరచు వస్తుండడంతో తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ ముద్ర వేసి అంగన్వాడి కేంద్రాలకు సరఫరా చేస్తున్నారని ఐసిడిఎస్ సూపర్వైజర్ వరలక్ష్మి అన్నారు. ఆదివారం ఆమె విలేకరులతో మాట్లాడారు. వెల్దుర్తి మండలంలో ఉన్న ప్రతి అంగన్వాడి కేంద్రానికి వచ్చే గుడ్లపైన ముద్ర లేకపోతే చిన్న పరిమాణం కలిగిన గుడ్లు తీసుకోవద్దని అంగన్వాడి టీచర్లకు సూచించారు. గతంలో కుళ్ళిన చిన్న పరిమాణం కలిగిన గుడ్లు సంబంధిత కాంట్రాక్టర్ సరఫరా చేస్తుండడంతో చెత్త పాలవుతున్న మాట వాస్తవమేనన్నారు. ఈ క్రమంలో సమగ్ర శిశు సంక్షేమ శాఖ దిద్దుబాటు చర్యలు చేపట్టిందన్నారు. అక్రమాలను నియంత్రించేందుకు ప్రభుత్వం కొత్త విధానానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఇకపై ప్రతి కోడిగుడ్డుపై అంగన్వాడి గుడ్డు అని ముద్రించి కేంద్రాలకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.





## పేరెంట్స్ కమిటీ అధ్యక్షునిగా అనిల్ కుమార్



**నవతెలంగాణ-కొల్చారం :** మండల కేంద్రమైన కొల్చారంలోని తెలంగాణ గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలో పేరెంట్స్ కమిటీ అధ్యక్షులుగా కొల్చారం గ్రామానికి చెందిన వనమాల అనిల్ కుమార్ ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గురుకుల పాఠశాలలో 5వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు కార్పొరేట్ తరహాలో విద్యను అందిస్తుందని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తమను నూతనంగా ఎన్నుకున్న సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం ఎస్సీ రెసిడెన్షియల్ ప్రిన్సిపల్ జయలక్ష్మి మాట్లాడుతూ.. విద్యార్థులకు కార్పొరేట్ తరహాలో బోధన జరుగుతుందని, తల్లిదండ్రులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. విద్యార్థులను తమ సొంత పిల్లలుగా చూసుకుంటున్నామని ప్రతి సంవత్సరం పేరెంట్స్ కమిటీ వేయడం జరుగుతుందని తెలిపారు. కమిటీలో బాగంగా ఉపాధ్యక్షులుగా సుధారాణి, ప్రధాన కార్యదర్శిగా ఎన్ శామయ్య, ట్రెజరర్గా చంద్రయ్య, కమిటీ సభ్యులుగా భూమేష్, సుజాత, భాస్కర్ రవికుమార్, శ్రీకాంత్, నందిని, వెంకటయ్య, నీరజ, రమేష్, వసంతలను ఎన్నుకున్నట్లు తెలిపారు.

## నేటి నుంచి ఓపెన్ స్కూల్, ఇంటర్ అడ్మిషన్లు

**రంగంపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖాజా అలీ**



**నవతెలంగాణ-కొల్చారం**

కొల్చారం మండల పరిధిలోని రంగంపేట ఉన్నత పాఠశాలలో ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్లో అడ్మిషన్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖాజా అలీ, ర్యావ శ్రీధర్ రెడ్డిలు ఆదివారం తెలిపారు. పాఠశాలకు రెగ్యులర్గా వెళ్లలేని వారికి ఇది ఒక మంచి సువర్ణావకాశమని, ఓపెన్ స్కూల్లో విద్యను అభ్యసించిన అభ్యాసకులు అనేక రంగాలలో స్థిరపడ్డారని తెలిపారు. ఓపెన్ టెన్త్లో దరఖాస్తు చేసుకునేవారు సంబందిత టీసి, ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రంతోపాటు 4 ఫొటోలు, ఇంటర్లో దరఖాస్తు చేసుకునే వారు టెన్త్ మెమో, టిసి, ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రం, 4 ఫొటోలు తప్పనిసన్నారు. పూర్తి వివరాలకు ఫోన్ 9440252670 నంబర్ సంప్రదించాలని కోరారు.

## మత్తడి పోచమ్మకు బోనాల ఊరేగింపు



**నవతెలంగాణ- కొల్చారం**

కొల్చారం మండలం అప్పాజీపల్లి గ్రామంలో మత్తడి పోచమ్మకు ముదిరాజుల ఆధ్వర్యంలో బోనాల ఊరేగింపు ఆదివారం ఘనంగా జరిగాయి. గ్రామంలోని వీధుల గుండా డప్పు వాయిద్యాల మధ్య బోనాలను ఊరేగింపు చేస్తూ అమ్మవారికి సమర్పించారు. ఇందులో భాగంగా పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు, యువకుల కేరింతలు పలువురిని ఆకట్టుకున్నాయి. దీంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్షులు ధనరాజ్, మాజీ అధ్యక్షులు గోపాల్, నర్సింలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చల్మెడ గ్రామంలో ఘనంగా బోనాల పండుగ



**తెలంగాణ-నిజాంపేట**

మండల పరిధిలోని చల్మెడ గ్రామంలోని అన్ని గ్రామదేవతలకు గ్రామంలోని అన్ని కులాల వారు ప్రతి ఇంటి నుంచి ఒక బోనం చొప్పున తీసుకువచ్చి ఆదివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలో గ్రామ దేవతలకు బోనాలు తీయడం జరుగుతుందని గ్రామ సర్పంచ్ నరసింహారెడ్డి తెలిపారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంటారెడ్డి తిరుపతిరెడ్డి మండలంలోని కాంగ్రెస్ నాయకులు అందరూ హాజరై అమ్మవారు దీవెనలను పొందారు. ఈ సందర్భంగా కంటారెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఆషాడమాసంలో బోనాలు తీయడం గ్రామాలలో ఆనవాయితీగా మారిందన్నారు గ్రామదేవతలకు మొక్కులు చెల్లించడంతో గ్రామాలలో పాడి పంటలు సమృద్ధిగా పండాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బిక్కన్నగారి లింగమ్ గౌడ్, మండల సేవాదళ్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి పంజా మహేందర్, జిల్లా బిసి సెల్ అధ్యక్షులు బాలయ్య, పట్టణ అధ్యక్షులు నసీరుద్దీన్, పిఎసిఎస్ కల్వకుంట మాజీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, బోయిని చంద్రం, రజాక్ పల్లి నారా గౌడ్, జీడి భూమా గౌడు, సామల మహేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కాకిరాజయ్య, చల్మెడ గ్రామ కమిటీ నాయకులు సంఘం నారాయణ, బొమ్మన నాగరాజు, బొమ్మెన మల్లేశం ఉప సర్పంచ్ రమేష్, బిక్షపతి, మధు , దుబ్బ రాజయ్య, బొమ్మ నరసయ్య, బిక్షపతి, భాజతిరుమలయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా కళాకారులు ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి




**నవతెలంగాణ-సంగారెడ్డి**

ప్రజా కళాకారులు తమ స్వార్థం కోసం కాకుండా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని ప్రజా నాట్య మండలి రాష్ట్ర అధ్యక్షుడు వి.ఆనంద్ పిలుపునిచ్చారు. ఆదివారం సంగారెడ్డిలో ఏర్పాటు చేసిన పీఎన్ఎం పాటల శిక్షణ కార్యక్రమం రెండో రోజు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ప్రజా గొంతుకలు మూగబోయాయన్నారు. ప్రజా సమస్యలను పాటల రూపంలో వివరించాల్సిన కళాకారులు గొంతు ఎండిపోయిందని, కళాకారులు తమ గళాలను ప్రభుత్వ వ్యతిరేక వైఫల్యాలు ఎండగడుతూ ప్రజలకు ఉపయోగపడేలా ప్రజలను చైతన్యం చేయాలన్నారు. కళాకారులందరిని ప్రభుత్వం ఆదుకోవాలని, కళాకారులకు ఫించన్లు, ఉచిత బస్ సౌకర్యం , గుర్తింపుకార్డులు ప్రభుత్వం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పి.ఆంజనేయులు, జిల్లా కోశాధికారి వి.యేసు, జిల్లా నాయకులు ఎం.అంజయ్య, ఎం.దౌలప్ప, సత్యనారాయణ, శ్రీలత, సుహాసిని, శంకర్, రాజు, పాండు తదితరులు పాల్గొన్నారు.

## దుద్దెడకు సాగునీరు అందివ్వాలి

**నవతెలంగాణ-కొండపాక**



కొండపాక మండలం దుద్దెడ నల్లచెరువుకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి తన్నీరు హరీష్ రావును దుద్దెడ గ్రామ సర్పంచ్ ఆరేపల్లి మహదేవ్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు కలిసి విజ్ఞప్తి చేశారు. ఆదివారం సిద్దిపేటలో మంత్రిని కలిసి వినతి పత్రం అందజేశారు. మర్పడగ శివారులోని గుండ్ల చెరువు నుంచి దుద్దెడ శివారులోని చెల్లని చెరువు, నల్ల చెరువులను నింపేలా కాలువ పనులు చేయాలని కోరారు. గొలుసు కట్టు కాలువ ద్వారా నీటిని పంపించవచ్చని వారు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించినట్టు సర్పంచ్ తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు దోమల ఎల్లం, గోనె శ్రీనివాస్, నాగులు, రాజయ్య తదితరులున్నారు.

## వాటా కోసం సమరానికి సిద్ధమవుదాం

**నవతెలంగాణ-సిద్దిపేట**




యాదవ జనాభా నిష్పత్తి ప్రకారం రాజకీయంగా వాటా సాధించాలంటే సమరానికి సిద్ధం కావల్సిందేనని యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్, పోచబోయిన శ్రీహరి యాదవ్లు అన్నారు. ఆగస్టు 13న జరుప తలపెట్టిన యుద్ధభేరి కోసం సన్నాహక సమావేశం ఆదివారం పట్టణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న రాజకీయ సంగ్రామంలో మన వాటా కోసం అందరము కలిసి ఉద్యమించాలన్నారు. ఆగస్టు 13న యుద్ధభేరిలో మీరంతా భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు వెంకటేష్, మల్లయ్య, బాలమల్లు, రాము, చంద్రశేఖర్, రాజేశం, మల్లికార్జున్, అనిల్ కుమార్, రాజు, వేణు, వెంకటేష్, కుమార్ , ఎల్లం యాదవ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నకు 'మార్గదర్శి' ఏవో శ్వేత కుమారి

- పంటల సాగుపై ఏఈవోలతో క్షేత్రస్థాయిలో ప్రక్షాళన
- వ్యవసాయ రంగంలో సమూల మార్పులు తెచ్చే దిశగా అడుగులు
- ఆధునిక పద్ధతులపై ఎప్పటికప్పుడు అవగాహనలు





**నవతెలంగాణ- కొల్చారం**

రైతును రాజు చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్న విషయం తెలిసిందే. అయితే ప్రభుత్వం ఎన్ని పథకాలు ప్రవేశపెట్టినా, శాస్త్రవేత్తలు ఎన్ని అధునాతన పద్ధతులను కనిపెట్టినా.. అవన్నీ క్షేత్రస్థాయిలో అమలైనప్పుడే రైతన్నలు ప్రయోజనం పొందుతారు. ఈ క్రమంలోనే వ్యవసాయ శాఖను ప్రక్షాళన చేస్తూ రాష్ట్రంలోని ప్రతి 5 వేల ఎకరాలకు ఒక వ్యవసాయ విస్తరణ అధికారిని ప్రభుత్వం నియమించింది. కొల్చారం మండలంలో 21 గ్రామ పంచాయతీలు ఉండగా అందులో పోతంశెట్టిపల్లి, కొల్చారం, రంగంపేట, పైతర, యెనగండ్ల కలిపి 5 క్లస్టర్లు ఉన్నాయి. ఇందులో భాగంగా 5 మంది వ్యవసాయ విస్తరణ అధికారులు విధులు నిర్వహిస్తూ.. రైతులకు అందుబాటులో ఉంటున్నారు. వారంతా రైతన్నలకు మార్గదర్శకులుగా నిలుస్తూ, తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం నెరవేరేలా కృషి చేసేందుకు వారితో మండల వ్యవసాయాధికారి శ్వేత కుమారి సమన్వయంతో వ్యవసాయ రంగంలో సమూల మార్పులు తెచ్చే దిశగా అడుగులు వేస్తున్నారు. అంతేకాకుండా మండలంలో విస్తృతంగా పర్యటించి ఆమె దిశానిర్దేశానికి అనుగుణంగా వ్యవసాయ విస్తరణ అధికారులు సంప్రదాయ వ్యవసాయ పద్ధతులను పాటిస్తూ.. ఆ క్రమంలో రైతులకు మెరుగైన విధానాలు వివరిస్తూ.. మార్పు దిశగా మార్గదర్శకత్వం వహిస్తున్నారు. అంతేకాకుండా లాభసాటి వ్యవసాయ విధానాలు, ఆధునిక పద్ధతులపై రైతులకు ఎప్పటికప్పుడు అవగాహనలు కల్పిస్తున్నారు. ఏదో ఒక పంట కాకుండా, సీజన్కు తగ్గట్టుగా లాభదాయక పంటలను సాగుచేసేలా ప్రోత్సహిస్తున్నారు. రైతు క్షేత్రాలలో నియంత్రిత వ్యవసాయ విధానాన్ని ప్రయోగాత్మకంగా నిరూపిస్తున్నారు. ఇందులో భాగంగానే పైతర క్లస్టర్కు చెందిన వ్యవసాయ విస్తరణ అధికారి రోజా.. తన క్లస్టర్ పరిధిలోని రైతులకు వెన్నుదన్నుగా నిలుస్తున్నారు. సాగులో నూతన మెలకువలు, ఆధునిక సాంకేతిక పద్ధతులను నేర్పడంలో ముందున్నారు. అంతేకాకుండా సాగులో సరికొత్త విధానాల వైపు రైతులను సమాయత్తం చేస్తున్నారు. రైతుల నుంచి రైతులకే' అనే నినాదంతో రైతులతో కలిసి క్షేత్ర స్థాయి సందర్శనలు నిర్వహిస్తున్నారు.

### బాధ్యతాయుతంగా పనిచేయడమే లక్ష్యం

**- ఏఈవో రోజా, పైతర క్లస్టర్**



విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా పనిచేయడమే తమ లక్ష్యం. సాగు పద్ధతులపై ఎప్పటికప్పుడు రైతులకు పలు రకాల సూచనలు చేస్తున్నాం. నిత్యం రైతులతో కలిసి ఉండటం సంతృప్తినిస్తుంది.

### వంట మార్పిడితో అధిక లాభాలు

**ఏఈవో నిరోష, రంగంపేట క్లస్టర్**



రైతులు పంట మార్పిడి చేయడం వల్ల అధిక లాభాలు వచ్చే అవకాశాలు ఉంటాయి. రైతు బీమా, రైతు బంధు దరఖాస్తులు ఎప్పటికప్పుడు స్వీకరిస్తున్నాం. రైతులకు అందుబాటులో ఉండి పనిచేయడమే తమ లక్ష్యం.

### సమూల మార్పులకు కృషి చేస్తున్నాం.

**శ్వేత కుమారి, వ్యవసాయాధికారి కొల్చారం**



వ్యవసాయ రంగంలో సమూల మార్పులకు కృషి చేస్తున్నాం. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా వ్యవసాయ విస్తరణ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటనలు చేస్తున్నాం. ఆధునిక పద్ధతులపై ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించి రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. రైతుబంధు, రైతు బీమా వంటి దరఖాస్తులు రైతుల నుంచి స్వీకరించి పెండింగ్లో లేకుండా పరిశీలన చేస్తున్నాం.

## అంగన్వాడి కోరికల దినాన్ని జయప్రదం చేయాలి

- **అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఏ అన్నపూర్ణ**



**నవతెలంగాణ-నర్సాపూర్**

నేటి అంగన్వాడి కోరికల దినాన్ని జయప్రదం చేయాలని అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఏ. అన్నపూర్ణ కోరారు. ఆదివారం ఆమె నర్సాపూర్లో విలేకరులతో మాట్లాడారు. ఐసిడిఎస్ ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు ఐ సి డి ఎస్ ను సంస్థగా కాకుండా ఒక ప్రాజెక్టుగానే చూస్తున్నారన్నారు. ఇప్పటివరకు ఐసిడిఎస్ లో పనిచేస్తున్న అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయకుండా స్కీం వర్కర్ల పేరుతో వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని మండిపడ్డారు. ఐసిడిఎస్కు సరిపడా బడ్జెట్ కేటాయించకుండా సరైన సదుపాయాలు కల్పించకుండా అంగన్వాడీ కేంద్రాలను నిర్వహిస్తున్నారని ఆమె తెలిపారు. ఐసిడిఎస్కు సరిపడా బడ్జెట్ కేటాయించాలని, అంగన్వాడి ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని. ఐసిడిఎస్లో నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని. పని భారాన్ని తగ్గించాలని ఇతర సమస్యలు పరిష్కరించాలని ఆమె డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా జూలై 10 వ తేదీన ఆల్ ఇండియా పిలుపులో భాగంగా మెదక్ జిల్లాలోని అంగన్వాడి ఉద్యోగులందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆమె కోరారు. సోమవారం ఉదయం 10 గంటలకు మెదక్ మార్కెట్ యార్డ్ వద్దకు రావాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్కు వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేస్తామని ఆమె తెలిపారు. జిల్లాలోని అంగన్వాడి టీచర్లు హెల్పర్లు మినీ టీచర్లు అంగన్వాడి కోరికల దినం కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని ఆమె కోరారు.

## పంచాయతీ కార్మికుల పట్ల పాలకుల వివక్ష

- నాలుగవ రోజు కు చేరిన కార్మికుల సమ్మె
- మోకాళ్లపై కూర్చుని నిరసన



**నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్**

గ్రామపంచాయతీ కార్మికులలో అత్యధికులు దళితులు కావడం వల్ల ప్రభుత్వం చర్చలకు పిలవకుండా వివక్ష పాటిస్తుందని తక్షణమే జాక్ని చర్చలకు ఆహ్వానించి సమస్యలు పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని గ్రామపంచాయతీ కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి ఆసిఫ్ డిమాండ్ చేశారు ఆదివారం తూప్రాన్ ఎంపీడీవో కార్యాలయం దగ్గర 4వ రోజు గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె కొనసాగింది. మనోహరాబాద్లో కార్మికులు మోకాళ్లపై కూర్చుని నిరసన తెలిపారు.. ఈ సందర్భంగా ఆసిఫ్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు కరోనా వంటి కష్ట కాలంలో తమ ప్రాణాలను పణంగా పెట్టి పల్లెలను పరిశుభ్రంగా ఉంచాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం మల్టీపర్పస్ విధానాన్ని తీసుకొచ్చి ఒకే కార్మికునికి అనేక రకాల పనులు అప్పగించి పని భారం పెంచిందన్నారు. తక్షణమే మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. పంచాయతీ కార్మికులకు పంచాయతీ కార్మికులకు పెరుగుతున్న ధరలకనుగుణంగా కనీస వేతనం రూ.19 వేలకు పెంచాలన్నారు. ముఖ్యమంత్రి వాగ్దానం మేరకు పంచాయతీ కార్మికులకు పర్మినెంట్ చేయాలన్నారు. ప్రమాదవశాత్తు మరణిస్తే పైసా రావటం లేదన్నారు. కార్మికులకు ప్రభుత్వ బీమా ఈఎస్ఐపిఎఫ్ పెన్షన్ వంటి సౌకర్యాలు కల్పించాలన్నారు రాష్ట్ర ప్రభుత్వం కార్మికులను బెదిరించడం మానుకోవాలని జేఏసీని చర్చలకు ఆహ్వానించి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ మండల అధ్యక్షులు శేఖర్ మహేష్ స్వామి వెంకటేష్ యాదగిరి నర్సింలు శంకరయ్య రమేష్ లక్ష్మి నరసమ్మ తదితరులు పాల్గొన్నారు

**నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్**

తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పెద్ద శంకరంపేటలో ఆదివారం పంచాయతీ కార్మికులు నాలుగో రోజు సమ్మెలో పాల్గొన్నారు. ప్రభుత్వం వెంటనే పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని. వారిని రెగ్యులరైజేషన్ చేయాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు పల్లెబోయిన రాములు, చాకలి రాములు, సంగయ్య, దాసు సురేందర్, మల్లేశం, సాయిలు, లచ్చమ్మ సాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య రంగంలో మంచి ఫలితాలు

**మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్**

**నవ తెలంగాణ- గజ్వేల్**

ముఖ్యమంత్రి కేసీఆర్ డైరెక్షన్, మంత్రి హరీశ్ రావు డెడికేషన్తో మంచి ఫలితాలు వైద్య రంగంలో వస్తున్నాయని కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామానికి చెందిన ఉడిది సత్తయ్య ప్రమాదానికి గురై ఆసుపత్రిలో చికితలు చేసుకున్నాడు. ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం రూ.57,500ల సీఎంఆర్ఎఫ్ చెక్కును సత్తయ్యకు మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాల్లో వైద్య రంగంలో అనేక మార్పులు తీసుకొచ్చి మంచి ఫలితాలను సాధిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి సూచించిన బాటలో వైద్య రంగాన్ని అద్భుతమైన బాటలు నడిపిస్తూ మంచి వైద్యాన్ని ప్రజలకు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమేనన్నారు. రానున్న రోజుల్లో సీఎం కేసీఆర్కు వెన్నుదన్నుగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు మండల అధ్యక్షుడు మద్ది రాజిరెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్ చాడ శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, మాజీ కో ఆప్షన్ అహ్మద్, బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు నిజామొద్దీన్, ముత్యం గౌడ్ తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్వి నూతన కమిటీ ఏర్పాటు

**నవ తెలంగాణ-సిద్దిపేట :** 33వ వార్డులో మంత్రి హరీశ్ రావు ఆదేశాల మేరకు కౌన్సిలర్ తస్లీమ్ బేగమ్-అబ్దుల్ మొయిజ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్వి వార్డ్ నూతన కమిటీ వేసినట్లు మున్సిపల్ వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, పట్టణ బీఆర్ఎస్వి టౌన్ ప్రెసిడెంట్ మహిపాల్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఉద్యోగ నియామకాల విషయం, సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. హరీశ్రావు యువతీ, యువకుల కొరకు ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ కార్యక్రమం ప్రారంభించారని, ఈ సదావకాశాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కౌన్సిలర్ తస్లీమ్ బేగమ్-అబ్దుల్ మొయిజ్లు నూతన విద్యార్థి విభాగం అధ్యక్షుడు షేక్ అద్నాన్ను, కమిటీని అభినందించారు. ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ పొందే అవకాశాన్ని యువతకు కల్పించినందుకు 33వ వార్డు యువతీ, యువకుల తరఫున ప్రత్యేక ధన్యవాదములు మంత్రికి తెలిపారు. పట్టణ ఉపాధ్యక్షుడు రాము, వార్డ్ ప్రెసిడెంట్ ఇబదుల్లాహ్ ఖురేషి, టౌన్ బీసీ కో ఆర్డినేటర్ ముదిగొండ శ్రీనివాస్, సీనియర్ నాయకులు గోరేమియా, జాకిర్, సమీర్, ఖయ్యుమ్ పాషా, షాహెద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో వ్యక్తి మృతి

**నవతెలంగాణ-జగదేవ్ పూర్**

గుండెపోటుకు గురై వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం అర్ధరాత్రి జగదేవ్పూర్ మండల పరిధిలోని అలిరాజపేట గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన రాచమల్ల కిష్టయ్య (70) కుటుంబ జీవనోపాధి నిమిత్తం గత కొంత కాలంగా ముంబాయిలో ఉంటున్నారు. అయితే అప్పుడప్పుడు కిష్టయ్య స్వగ్రామానికి వస్తుంటాడు. ఈ క్రమంలో ఇటీవల స్వగ్రామానికి వచ్చిన కిష్టయ్య శనివారం అర్ధరాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో గుండెపోటు వచ్చింది. అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి కుటుంబానికి రజక సంఘం ఆర్థిక సహాయం అందించారు. అలిరాజపేట గ్రామంలో గుండెపోటుతో మృతి చెందిన రాచమల్ల కిష్టయ్య కుటుంబ సభ్యులను ఆదివారం మండల రజక నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేష్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు గ్రామానికి విచ్చేసి కుటుంబ సభ్యులకు రూ.5000లు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో మండల రజక సంఘం గౌరవాధ్యక్షుడు అక్కారం నర్సింలు, ఉపాధ్యక్షులు వడ్లకొండ శ్రీనివాస్, రాచకొండ యాదగిరి, కోశాధికారి రాచకొండ బాల్ నర్సయ్య, అలిరాజపేట ఉపసర్పంచ్ రాచమల్ల రమేశ్, రజక సంఘం నాయకులు రాచమల్ల నర్సింలు, నారాయణ, పాండు తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ జెండావిష్కరణ

**నవతెలంగాణ-నంగునూరు :** ఏబీవీపీ వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా ఆదివారం నంగునూరు మండల కేంద్రంలో శివాజీ విగ్రహం ఆవరణలో ఏబీవీపీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ విద్యార్థి పరిషత్ విద్యార్థుల సంక్షేమం కోసం పాటు పడుతూ, అనేక సేవ కార్యక్రమాల్ని కూడా నిర్వహిస్తుందన్నారు. ఆందోళన కార్యక్రమాలు కాకుండా నిర్మాణాత్మకమైన కార్యక్రమాన్ని కూడా విద్యార్థి విభాగం చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు తుపాకుల నరేష్, గౌరబోయిన రాజు, చరణ్, అజయ్, లోకేష్, శనిగరం రాజు, పాత సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా బీఆర్ఎస్

**నవతెలంగాణ-మర్కుక్ :** మండలంలోని దామరకుంట గ్రామానికి చెందిన మంగళి రామయ్య(50) గుండెపోటుతో ఆదివారం తెల్లవారుజామున మృతిచెందాడు. ఈ విషయం ఎంపీటీసీ క్రిష్ణ యాదవ్ సర్పంచ్ గాయత్రి బాల్ నర్సయ్య బీఆర్ఎస్ మండల నాయకులకు సమాచారం ఇవ్వగా బీఆర్ఎస్ పార్టీ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కర్ణాకర్ రెడ్డి రూ. 10వేలు,మర్కుక్ ఎంపీపీ తాండ పాండు గౌడ్ రూ. 5 వేలు, మర్కుక్ జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రామచంద్రం యాదవ్ రూ.5వేలు, ఎంపీటీసి క్రిష్ణ యాదవ్ రూ.2వేలు, సర్పంచ్ గాయత్రి బాలనర్సయ్య రూ. 2వేలు,గజ్వేల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి బాబుయాదవ్, ఉపసర్పంచ్ పత్తి ఆంజనేయులు రూ. 2వేలు అంత్యక్రియలకు అందజేసినారు.

## ఎమ్మెల్యే సీతక్క జన్మదిన వేడుకలు

**నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్**

పేద బడుగు బలహీన వర్గాల కోసం పనిచేసే వ్యక్తి ములుగు ఎమ్మెల్యే సీతక్కని గజ్వేల్ మండలం అక్కారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్, మంద రవిలు అన్నారు. ఆదివారం ప్రజ్ఞాపూర్ ఆశాజ్యోతి ఆశ్రమంలో సీతక్క 52వ పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు అనంతరం కేక్ కట్ చేసి ఆశ్రమం పొందుతున్న చిన్నారులకు పండ్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే సీతక్క పేదరికంలో జయించి ఎమ్మెల్యే స్థాయికి ఎదగడం గర్వించదగ్గ విషయమన్నారు. పేదరిక నిర్మూలన కోసం అణగారిన వర్గాలను చైతన్యవంతులు చేయడమే ఆమె లక్ష్యంగా పనిచేస్తున్నారన్నారు. అనునిత్యం పేదల కోసం పరితపించే సీతక్క ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో ఉండాలన్నారు. కరోనా సమయంలో ప్రతి ఒక్కరికి ఎంతో చేయూతనందించారన్నారు. గిరిజన జాతులను చైతన్యం చేయడంలో ఆమె శ్రమ మరువలేనిన్నారు. ఈ కార్యక్రమం నాయకులు పంజా మల్లేశం, మంద ప్రశాంత్, యూత్ అధ్యక్షుడు భాను,సురేష్, సతీష్, భాను, నాగరాజు, వంశీ, కిరణ్, యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

**నవ తెలంగాణ-మిరుదొడ్డి**

ములుగు ఎమ్మెల్యే అడవి బిడ్డ పేదల పెన్నిధి సీతక్క చేస్తున్న సేవలు మరువలేనివని అక్బర్ పేట భూంపల్లి మండలం కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గజబికార్ అశోక్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఉండి పేద బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచిన నాయకురాలు ములుగు ఎమ్మెల్యే సీతక్కకు ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు .సీతక్కకు ఎల్లవేళలా పేద ప్రజలు అండగా ఉంటారన్నారు. పేద కుటుంబంలో పుట్టి పేద ప్రజల సమస్యలు పరిష్కారమయ్యే దిశగా ప్రజల వెంటే ఉంటూ ప్రజల మధ్య ఉంటున్న నాయకురాలు సీతక్క అని అశోక్ అన్నారు.

## యదేచ్చగా నాసిరకం సీసీ రోడ్డు పనులు

**పట్టించుకోని అధికారులు**




**నవతెలంగాణ-నిజాంపేట**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలోని వార్డులలో సీసీ రోడ్డు పనులకు వేల కోట్ల రూపాయలను కేటాయిస్తుంది. నిజాంపేట మండల కేంద్రానికి సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి ఒక కోటి 30 లక్షల రూపాయలు మంజూరు చేశారు. నాణ్యత ప్రమాణాలతో కూడిన సీసీ రోడ్లు వేయాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నప్పటికీ, కాంట్రాక్టర్లు నాసిరకం పనులు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిజాంపేట మండల కేంద్రంలోని 3వ, 4వ వార్డులకు సంబంధించిన రోడ్లు నస్కల్ ఎక్స్ రోడ్డు నుంచి చిలుకలమ్మ గుడి వరకు రూ.25 లక్షలతో వేస్తున్న సీసీ రోడ్డు నాసిరకంగా వేస్తున్నారని నిజాంపేట గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దాదాపుగా 5 లారీల డస్ట్ ఉంటే ఒక లారీ ఇసుక ఉంటుందని గ్రామస్తులు తెలిపారు. సిమెంటు కంకర ఇసుక సమపాళ్లలో కలిపి సిసి రోడ్ వేయాలని ప్రభుత్వ నిబంధనలు ఉన్నప్పటికీ అవేమీ పట్టించుకోకుండా డస్ట్ తోనే సిసి రోడ్డు వేస్తున్నారని, అవి తొందరగా పగిలిపోయే ప్రమాదం ఉందని గ్రామస్తుల ఆరోపిస్తున్నారు. సిసి రోడ్లు వేసేటప్పుడు అధికారుల పర్యవేక్షణ కరువైందని అందుకే కాంట్రాక్టర్ ఇష్టం వచ్చిన రీతిలో డస్టుతోనే సిసి రోడ్లు వేస్తున్నారని ప్రజలు వాపోతున్నారు ఎన్నిసార్లు అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకోవడంలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నాణ్యత ప్రమాణాలు పాటించకుండా సిసి రోడ్ వేస్తున్న కాంట్రాక్టర్పై తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీరాజ్ ఏఈని వివరణ కోరగా ఇసుకను డస్ట్ను సమపాళ్లలో కలపాలన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటించని ఎడల వారిపై తగు చర్యలు తీసుకుంటామన్నారు.

## తూతూ మంత్రంగా ధరల పట్టికలు స్టాక్ బోర్డులు



**నవతెలంగాణ- నిజాంపేట**

మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ దుకాణాలను ధరల పట్టికలు స్టాక్ బోర్డులు సరిగా లేవని తూతూ మంత్రంగా బోర్డులను ఏర్పాటు చేశారని మండల రైతులు వాపోతున్నారు. మండల కేంద్రంలోని మారుతి ట్రేడర్స్ ఫర్టిలైజర్, ఆగ్రో రైతు సేవ కేంద్రంలో కూడా సరైన ధరల పట్టికలు స్టాక్ బోర్డులు లేక ఇష్టం వచ్చిన ధరలకు ఎరువులను, విత్తనాలను, పెస్టిసైడ్లను అమ్ముతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. రైతులు వచ్చి ధరల పట్టికలను చూసుకొని కొనుగోలు చేయాలంటే స్టాకు తెలవడం లేదు, ధరల పట్టిక తెలవడం లేదు. బోర్డ్ పై ధరలను, స్టాక్ను తికమకగా రాసిపెట్టి రైతులను అయోమయానికి గురి చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి నిబంధనలను పాటించని ఫర్టిలైజర్ దుకాణాలపై తగిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. వ్యవసాయ అధికారి సతీష్ కుమార్ను వివరణ కోరగా స్టాక్ బోర్డులు ధరల పట్టికలు సరిగా లేకపోతే దుకాణాలపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## రైతులకు రుణమాఫీ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమే

**నవతెలంగాణ-చేగుంట :** రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ అన్నారు. చేగుంట మండలంలో శనివారం విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 8 మండలాలకు అధ్యక్షులను ఎంపిక చేసి వారికి నియామక పత్రాన్ని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ మహాసభలో అధ్యక్షులకు చెరుకు శ్రీనివాస్ రెడ్డి అందజేశారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ, 108, 104, సేవలను అమల్లోకి తెచ్చిందని, వృద్ధాప్య పింఛన్లు వికలాంగుల పింఛన్లు పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. తెలంగాణ ఇచ్చింది తెలంగాణ తెచ్చింది సోనియమ్మ అని, ఇప్పటి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పడితే రైతులకు రుణమాఫీ, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. నిరుద్యోగ భృతి, వృద్ధాప్య, ఒంటరి మహిళ, ఒకరికి వరస కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. అలాగే ఎంతో నమ్మకం ఉంచి మండల అధ్యక్షునిగా నియమించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డికి, తోటి కార్యకర్తలకు, కృతజ్ఞతలు తెలిపారు. అందుబాటులో ఉండి ఎప్పుడు ఏ ఆపద వచ్చినా ముందంజలో ఉండి ఎల్లవేళలా సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు స్టాలిన్ నర్సింలు, ఆగం, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 4
సిద్దిపేట
సోమవారం 10 జులై 2023



## లైబ్రేరియన్ కృష్ణారెడ్డి సేవలు మరువలేనివి

### జేఎన్వి అసిస్టెంట్ కమిషనర్ కెవి సుబ్బారెడ్డి



**నవతెలంగాణ-వర్గల్ :** జవహర్ నవోదయ విద్యాలయ విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దిన లైబ్రేరియన్ కృష్ణారెడ్డి సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని జవహర్ నవోదయ విద్యాలయ సమితి అసిస్టెంట్ కమిషనర్ కేవీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు . ఉమ్మడి మెదక్ జిల్లా వర్గల్ జవహర్ నవోదయ విద్యాలయంలో లైబ్రేరియన్ కృష్ణారెడ్డి పదవీ విరమణ మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు . జ్ఞానాన్ని విద్యార్థులకు పంచి ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దిన ఘనత ఆయన దక్కించుకున్నట్లు స్పష్టం చేశారు . విజ్ఞాన సముపార్జన లక్ష్యంగా వర్గల్ జవహర్ నవోదయ విద్యాలయంలో ప్రత్యేక గ్రంథాలయాన్ని రూపొందించి విద్యార్థులకు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.. అనంతరం లైబ్రేరియన్ కృష్ణారెడ్డిని వర్గల్ జవహర్ నవోదయ విద్యాలయం ఆధ్వర్యంలో అధ్యాపక, అధ్యాపకేతర బృందం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ రాజేందర్ , పూర్వ ప్రధాన ఆచార్యులు వెంకటరమణ , రమేష్ రావు , వైస్ ప్రిన్సిపాల్ సత్యవతి , పూర్వ విద్యార్థి , గౌరారం సీఐ సంపత్ కుమార్ పాల్గొన్నారు .

## కుకునూరు పల్లిలో గ్రంథాలయ భవనాన్ని పరిశీలించిన చైర్మన్



**నవతెలంగాణ-కొండపాక**

కుకునూరు పల్లిలో ఏర్పాటు చేసిన గ్రంథాలయ భవనాన్ని జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆదివారం పరిశీలించారు. త్వరలోనే గ్రంథాలయాన్ని ఇక్కడ ప్రారంభించనున్నామన్నారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాలను యువత సద్వినియోగ పరుచుకోవాలని తెలిపారు. అధునిక అంగులతో ఏర్పాటు చేయడం కుకునూరు పల్లికి ప్రత్యేకత అన్నారు. పీఎఎస్ ఆర్ సంస్థ చైర్మన్ పోల్కంపల్లి నరేందర్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ అమరేందర్, మండల కోఆప్షన్ సభ్యుడు అజిముద్దీన్ తదితరులున్నారు.

## సిద్ధప్ప రచనలను యువత ఆదర్శంగా తీసుకోవాలి

### ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్



**నవతెలంగాణ-కోహెడ**

సిద్ధప్ప రచనలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్ అన్నారు. ఆదివారం మండలంలోని గుండారెడ్డిపల్లి గ్రామంలో తెలంగాణ వేమనగా ప్రసిద్ధికెక్కిన సిద్ధప్ప వరకవి 120వ జయంతిని పురస్కరించుకొని ఆయన ఆశ్రమంలో విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. అలాగే గ్రామపంచాయితీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను నిర్వహించగా కార్యక్రమంలో పాల్గొని సర్పంచ్ ఓరుగంటి అశోక్‌రెడ్డి, ఎంపీటీసీ సుతారి కళ్యాణి కనకయ్యలతో కలిసి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిద్ధప్ప రచనలకు తెలంగాణ ప్రభుత్వం తగిన గుర్తింపునిచ్చిందన్నారు. అలాగే గోల్కొండ కవిగా తెలంగాణ వేమనగా ప్రసిద్ధిగాంచారని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకునేలా ఆయన రచనలు ఉన్నాయన్నారు. సిద్ధప్ప ఆశ్రమాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమాలలో సిద్ధప్ప కుమారుడు మాణిక్యలింగం, ఉపసర్పంచి రాములు, పంచాయతీ కోఆప్షన్ సభ్యులు సంజీవరెడ్డి, కనకయ్య, ఉపాధ్యాయుడు సత్యనారాయణ, బీఆర్ఎస్ నాయకులు పాము శ్రీకాంత్, కుమారస్వామి, కిషన్, యాదగిరి, కోటేశ్వర్, కాంగ్రెస్ నాయకుడు అజ్జుయాదవ్, బాలవికాస ప్రతినిధి సత్యనారాయణ పాల్గొన్నారు.

## డివిజన్ సాధన కోసం అన్ని పార్టీలు కలిసి రావాలి

### జేపీసీ కో చైర్మన్ పుర్మ ఆగంరెడ్డి



**నవతెలంగాణ-చేర్యాల**

చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన కోసం చేపట్టిన ఉద్యమంలో అన్ని రాజకీయ పార్టీలు కలిసి రావాలని జేపీసీ నియోజకవర్గ కో చైర్మన్ పుర్మ ఆగంరెడ్డి కోరారు. చేర్యాల మండల పరిధిలోని కొత్త దొమ్మాట గ్రామంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశానికి ఆగం రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అధికార పార్టీ నాయకులకు ఈ ప్రాంతం మీద చిత్తశుద్ధి ఉంటే తమ పదవులను పక్కనపెట్టి ఈ ప్రాంత బిడ్డలుగా జేఏసీలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నియోజకవర్గ నాయకులు అందె అశోక్, గూడ రాజిరెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.అనంతరం గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. జేఏసీ కన్వీనర్‌గా కర్రె నర్సింహులు, కో కన్వీనర్లుగా రేకులపల్లి ఇంద్రసేనారెడ్డి, సొంటిరెక్కల రామరాజు, సలహాదారులుగా కర్క లింగారెడ్డి, కొలిపాక వెంకటయ్య, యూత్ కన్వీనర్ గా శెట్టె బాపు రాజు, కో కన్వీనర్ గా బస్వరాజుల కరుణాకర్ ప్రతినిధులుగా సొంటిరెక్కల కుమార్, బస్వరాజు కనకయ్య, సొంటిటిరెక్కల కనకయ్య, తాండ్ర కనకయ్య, పచిమడ్ల పర్శరాములు, పర్వతం చంద్రయ్య, బస్వరాజు రాములు, కొమ్మరాజుల ప్రవీణ్, కొమ్మరాజుల తిరుపతి, కర్క నరసింహారెడ్డి, కర్క రాజిరెడ్డి, కొలిపాక భాస్కర్, తాండ్ర సత్తయ్య, కుకునూరుపల్లి రంగయ్య, పోలోజు మల్లేశం, శెట్టె శ్రీకాంత్ తో పాటు మొత్తం 18మందిని ఎన్నుకున్నారు.

## సీపీఎస్ ఉద్యోగుల రథయాత్ర పోస్టర్ ఆవిష్కరణ



**నవతెలంగాణ- గజ్వేల్**

సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలనే డిమాండ్‌తో టీఎస్ సిపిఎస్ ఈయు నిర్వహించనున్న పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర పోస్టర్‌ను గజ్వేల్‌లోని టిఎన్జీవో భవన్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు కూరాకుల శ్రీనివాస్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మల్లికార్జున్ మాట్లాడుతూ 2004 తర్వాత నియామకమైన ఉద్యోగ ఉపాధ్యాయులకు వర్తింపజేస్తున్న నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేస్తూ పాత పెన్షన్ పునరుద్ధరణ చేయాలని ఏకైక డిమాండ్‌తో అభి నహీతో కబీ నహీ అనే నినాదంతో ముందుకు వెళ్తున్నామన్నారు. ఈ నెల 16 నుంచి 31వ తేది వరకు పాత పెన్షన్ సాధన సంకల్ప రథ యాత్ర నిర్వహిస్తున్నామన్నారు. 16వ తేదీ శక్తి పీఠాలలో ఒకటైన జోగులాంబ ఆలయం నుంచి ప్రారంభమయ్యే యాత్ర 33 జిల్లాల గుండా కొనసాగి 31వ తేదీ యాదగిరిగుట్టకు చేరుకోవడంతో యాత్ర ముగుస్తుందని తెలిపారు. ఈ సంకల్ప రథయాత్రను విజయవంతం చేయాలని రాష్ట్రంలోని సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులను కోరారు. అదేవిధంగా ఈ యాత్ర 27వ తేదీ సాయంత్రం గజ్వేల్‌కు చేరుకొని 28వ తేదీ ఉదయం ఏడు గంటలకు గజ్వేల్ పట్టణంలో సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులతో బహిరంగ సభ ఉంటుందన్నారు. ఈ సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇక అన్ని వర్గాలకు అడిగినది ఇస్తున్న కేసీఆర్ ఉద్యోగ ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిన సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలుపరచాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎస్ జిల్లా బాధ్యులు దేవరాజ్, శశి యాదవ్ టీఎన్జీవో డివిజన్ అధ్యక్షులు లింగం, వివిధ సంఘాల బాధ్యులు శశిధర్ శర్మ, రాజులు వలీ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహానికి రూ.1.21లక్షలు నగదు అందజేత



**నవతెలంగాణ-నంగునూరు**

నంగునూరు మండలం జెర్రీ పోతుల తండా గ్రామంలో కొత్తగా నిర్మించే దుర్గా వీరాంజనేయ స్వామి దేవాలయంలో విగ్రహానికి దాత గూగులోత్ యాదగిరి-మేఘన యజ్ఞశ్రీ (అలియాస్ పాండు) రూ.1.21 లక్షలు అందజేశారు. దాత పాండు ఈ నగదును గ్రామ సర్పంచ్ భిక్షపతి నాయక్, కమిటీ సభ్యులకు అందించారు. కమిటీ సభ్యుల తరపున గ్రామ సర్పంచ్ తదితరులు విగ్రహ దాత దంపతులను శాలువాతో సన్మానించారు. వారి తల్లిదండ్రులకు గ్రామ పంచాయతీ తరుపున ధన్యవాదములు తెలిపారు.


## ఘనంగా బోనాల పండుగ



**నవ తెలంగాణ-సిద్దిపేట**

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతి రూపం ఆషాడంలో అంగరంగా వైభవంగా నిర్వహించే బోనాల పండుగను పురస్కరించుకొని స్థానిక సిద్దిపేట పట్టణంలోని సుడా ఆఫీస్ ఎదురుగా ఉన్న శ్రీ మైసమ్మ, దుర్గమ్మ ఆలయంలో ఆదివారం శ్రీ మైసమ్మ ఫ్యామిలీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా బోనాలు తీశారు. ముఖ్య అతిథిగా 4వ వార్డ్ కౌన్సిలర్ కొండం కవిత సంపత్ రెడ్డి పాల్గొన్నారు. శ్రీ మైసమ్మ ఫ్యామిలీ అసోసియేషన్స్ సభ్యులు చింతాకుల సత్యం, యాదగిరి, హరి, రమాకాంత్, వెంకటయ్య, నర్సింలు, రాజు, రవి, మోహన్, నారాయణ, మల్లేశం, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణం రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత




**నవతెలంగాణ- గజ్వేల్ :** పర్యావరణం రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పజ్ఞాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధునాల శ్రీనివాస్ అన్నారు. వాయు కాలుష్యాన్ని నివారించి ఆరోగ్యంగా ఉండాలని కోరుతూ ఆదివారం గజ్వేల్‌లో ర్యాలీ నిర్వహించారు. భూమి నీరు వాయువు ఆకాశం పంచభూతాలను కాలుష్యం నుంచి కాపాడాలని ఆయన కోరారు. ప్లాస్టిక్ సంచులకు బదులుగా బట్ట సంచులు వాడడం మంచిదన్నారు. ఇంట్లో ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలన్నారు.

# పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి









**నవ తెలంగాణ-మిరుదొడ్డి**

పంచాయతీ గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేసి ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించాలని సీఐటీయూ మండల కార్యదర్శి మద్దెల అంజయ్య, గ్రామపంచాయతీ కార్మికులు సురేందర్ అన్నారు. ఆదివారం మిరుదొడ్డి మండల కేంద్రంలో 3వ రోజు సమ్మె కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న సిబ్బందిని ప్రభుత్వం గుర్తించి వారికి కనీస వేతనం రూ.26 వేల వేతనాలు ఇచ్చి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు..ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ఎనిమిది గంటల పనిని మాత్రమే అమలు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వినోద్, మహేష్, నర్సింలు, పరుశరాములు మైసయ్య ,రాజయ్య లక్ష్మీ, దుర్గ తో పాటు పాల్గొన్నారు.

**నవతెలంగాణ-జగదేవపూర్**

మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సఫాయి కార్మికులకు ఆదివారం కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు తుంకుంట నర్సారెడ్డి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సఫాయి కార్మికుల పట్ల బీఆర్ఎస్ ప్రభుత్వం వైఖరి సరైంది కాదన్నారు. స్వచ్ఛ గ్రామాలు అని ఢిల్లీకి పోయి అవార్డులు తెచ్చుకున్న ప్రభుత్వం అందుకు కారకులైన సఫాయి కార్మికులను మరచిపోవడం సిగ్గుచేటన్నారు. తక్కువ జీతాలు ఇచ్చి ఎక్కువ పని చేయించుకోవడానికి సిగ్గు ఉండాలని అన్నారు. సఫాయి కార్మికుల అంటే కిందిస్థాయి కార్మికులని వారు బాగుంటేనే గ్రామం పరిశుభ్రంగా ఉంటుందన్నారు. ఒక్క సఫాయి కార్మికునికి కొడుకుకైనా తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఉద్యోగం వచ్చిందా అని ప్రశ్నించారు. చట్టసభల్లో కూర్చుని ఇష్టం వచ్చిన రీతిలో జీతాలు పెంచుకున్న అధికార పార్టీ ఎమ్మెల్యేలు సఫాయి కార్మికులకు జీతాలు పెంచాలని సోయి లేదా అని ప్రశ్నించారు. వెంటనే 10 లక్షల బీమా ప్రకటించి, నెలకు రూ.19 వేల జీతం ప్రకటించే వరకు కాంగ్రెస్ పార్టీ కార్మికుల పక్షాన పోరాడుతుందన్నారు. లేనియెడల సఫాయి కార్మికుల ఉద్యమానికి వెన్నంటి ఉంటామని ధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో జగదేవపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, గొల్లపల్లి ఎంపిటిసి మహేందర్ యాదవ్,మాజీ సర్పంచ్ మల్లేశం,సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, అమర రాము, నరసింహ రెడ్డి, వెంకటరెడ్డి, అజీష్,బాబు, పేర్ల వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

**నవతెలంగాణ దుబ్బాక రూరల్**

సిద్దిపేట జిల్లా దుబ్బాక ఎంపీడీవో కార్యాలయం ముందు ఆదివారం గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె 4వ రోజు సమ్మెకు సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు కొంపల్లి భాస్కర్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులు కొంపల్లి భాస్కర్ మాట్లాడుతు గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల వెంటనే పరిష్కరించి కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మల్టీ పర్పస్ విధానాన్ని వెంటనే రద్దుచేసి కార్మికులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు సమ్మె కొనసాగుతుందని సీఐటీయూ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారులచే కార్మికులను బెదిరింపులకు పాల్పడే విధానాన్ని మానుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

**నవతెలంగాణ-కొండపాక**

కొండపాక మండల గ్రామపంచాయతీ కార్మికులు తమ సమస్యలు వెంటనే పరిష్కరించి రాష్ట్ర ప్రభుత్వం తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బర్మ కొమురయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం కొండపాక యంపిడివో కార్యాలయం ముందు సమ్మె నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల శిబిరానికి వచ్చి సంఘీభావం తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు కేసీఆర్ పాలనలో వెట్టి చాకిరికి గురవుతున్నారన్నారు. మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని కోరారు. పంచాయతీ కార్మికులకు ప్రమాద బీమా వర్తింపచేయాలని, అర్హత ఉన్నవారికి పదోన్నతులు కల్పించాలన్నారు. ఎవరి బెదిరింపులకు, బుజ్జగింపులకు కార్మికులంతా తలొగ్గకుండా ఐక్యంగా పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి అమ్ముల బాల నర్సయ్య, మర్కుక్ పోశయ్య, జాలిగామ ప్రభాకర్, కిన్నెర కళవ్వ, మల్లె శ్రీనివాస్, నవీన్, తలారి ఐలయ్య, కొమ్ము నర్సింలు, రాజవ్వ, లచ్చవ్వ, నరహరి, మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## దళితులను అవమానపరిచిన వారిని శిక్షించాలి




సీపీఐ (ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి

**నవ తెలంగాణ-సిద్దిపేట అర్బన్**

జగదేవ్‌పూర్ మండలం తిమ్మాపూర్ గ్రామంలో దళితులకు క్షవరం చేయవద్దని అవమానపరిచిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మల్లారెడ్డి మాట్లాడుతూ తిమ్మాపూర్ గ్రామంలో దళితులకు షాపులలో క్షవరం చేయవద్దని ఊరు బయట చెట్టు కింద క్షవరాలు చేయాలని గ్రామంలో నిర్ణయించడం సభ్య సమాజం తలదించుకునేలా ఉందన్నారు. నేటి ఆధునిక సమాజంలో ఇంకా కుల వివక్ష కొనసాగడం సిగ్గుచేటన్నారు. దళితుల అభ్యున్నతికి పాటు పడుతున్నామన్న పాలకులు, స్వయంగా ముఖ్యమంత్రి నియోజకవర్గంలోని గ్రామంలోనే ఇంత పెద్ద ఎత్తున వివక్ష ఉండటం పాలకుల వైఫల్యానికి నిదర్శనమన్నారు. గ్రామంలో దళితులకు చెట్టు కింద క్షవరం చేసినట్లుగా సాక్షాలు ఉన్నాయని, అయినా అధికారులు వారిని అరెస్టు చేసి శిక్షించకపోవడం సరైంది కాదన్నారు. వెంటనే కేసు నమోదు చేసి బాధ్యులను కఠినంగా శిక్షించాలని, జిల్లా ఉన్నతాధికారులు గ్రామాన్ని పర్యవేక్షించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన ,పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ సర్పంచ్ కాముని గోపాలస్వామి, రాళ్ల బండి శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

**నవ తెలంగాణ-రాయపోల్**



దళితులపై కుల వివక్షను చూపుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ టిఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల శ్రీనివాస్ అన్నారు. జగదేవ్ పూర్ మండలం తిమ్మాపూర్ గ్రామంలో గల 68 దళిత కుటుంబాలకు నాయి బ్రాహ్మణులు వివక్షత చూపిస్తూ కటింగ్ చేయమని నిరాకరించడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. సాటి మనిషిగా చూడని సమాజంలో మనం ఉండటం చాలా బాధాకరమన్నారు. అంటరాని వారిగా అవమాన పరుస్తున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి వివక్షను కొనసాగిస్తున్న వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా గ్రామంలోని మిగతా కులాల వారికి అవగాహన కల్పిస్తూ దళిత కుటుంబాలకు దేవాలయ ప్రవేశం కల్పించాలని డిమాండ్ చేశారు. అంటరానితనము పాటించిన వారిపై దండోర వేయక తప్పదని హెచ్చరించారు. సీఎం నియోజకవర్గంలో నేటికీ కుల వ్యవస్థ అంటరానితనం పాటించడం చాలా బాధాకరమన్నారు. ప్రతి నెల చివరి రోజు 31న పౌర హక్కుల దినోత్సవం నిర్వహించే విధంగా జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ చొరవ తీసుకోవాలని కోరారు. అలాగే తిమ్మాపూర్ గ్రామంలో అంటరానితనం పాటించిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోకపోతే ఎమ్మార్పీఎస్ టిఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు.

## ఆర్టీసీ టి-9 సేవలు మరింత విస్తృతం

### గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఆర్టీసీ డిపో మేనేజర్ బి.సురేఖ



**నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్**

ఆర్టీసీ ప్రయాణికులకు ఆర్థిక భారం తగ్గించేందుకే సమస్త టీ9 సేవలను మరింత విస్తృతంగా ముందుకు తీసుకువస్తుందని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఆర్టీసీ డిపో మేనేజర్ బి సురేఖ అన్నారు. ఆదివారం ఆర్టీసీ సంస్థ తీసుకున్న నిర్ణయంపై ఆమె వివరించారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రయాణికుల ఆర్థికభారం తగ్గించేందుకు ఆర్టీసీ సమస్త మరో అడుగు ముందుకు వేసిందన్నారు. ఇప్పటివరకు టి-9 టికెట్ సేవలలో ఉన్న సమయాన్ని 3 గంటలు పొడిగించిందన్నారు. 55 నుంచి 60 కి.మీ పరిధిలో అందుబాటులోకి తెచ్చిన టి-9 రోజువారి రూ.100 టికెట్ ను టీఎస్ ఆర్టీసీ మార్పులు చేసిందని పేర్కొన్నారు. పల్లె వెలుగు బస్సుల్లో ప్రయాణించే మహిళలు, సీనియర్ సిటిజన్ల కోసం తొలిసారిగా అందుబాటులోకి తెచ్చామన్నారు. ఈ టికెట్ ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు వర్తిస్తుందన్నారు . గతంలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకే ఈ టికెట్ చెల్లుబాటు అయ్యేదని గుర్తుకు చేశారు. ప్రయాణికుల నుంచి వచ్చిన అభ్యర్థనల మేరకు ఈ టికెట్ ను సాయంత్రం 6 నుంచి రాత్రి 9 గంటల వరకు పెంచుతూ సంస్థ నిర్ణయం తీసుకుందన్నారు. తిరుగు ప్రయాణంలో ఎక్స్ ప్రెస్ బస్సులో కూడా రూ.20 చెల్లించి ప్రయాణించే సదుపాయం కల్పించమన్నారు. ఈ అవ కాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగ పర్చుకోవాలని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఆర్టీసి డిపో మేనేజర్ బి. సురేఖ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యల పరిష్కారానికి 12న విద్యా సంస్థలు బంద్






ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పెక్క అంజి, పెర్క చక్రి

**నవ తెలంగాణ-సిద్దిపేట**

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని జులై 12న రాష్ట్రవ్యాప్తంగా విద్య సంస్థలు బంద్ నిర్వహిస్తున్నామని ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పెక్క అంజి, పెర్క చక్రిలు తెలిపారు. పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ విద్య రంగ సమస్యలు పరిష్కరించాలని, కేజీ టు పీజీ ఉచితవిద్య అమలు కావాలని, గురుకుల పాఠశాలకు సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను, ఖాళీగా ఉన్న ఎంఈఓ పోస్టులను భర్తీ చేయాలని, కార్పొరేట్ విద్యా సంస్థలో ఫీజు నియంత్రణ కోసం ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకురావాలన్నారు. సంక్షేమ హాస్టల్లో మెస్ కాస్ట్ పెంచాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్య రంగ సమస్యలు పరిష్కారం చేసి, పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీలో మధ్యాహ్న భోజనం అమలు చేయాలన్నారు. పలు డిమాండ్లను పరిష్కరించాలని వామపక్ష విద్యాసంఘాలు జూన్ 12న బంద్‌కు పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు. ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు సహకరించాలని వారు కోరారు.

**నవతెలంగాణ-ములుగు**

ములుగు మండల కేంద్రంలో విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు నరేష్ అన్నారు.జూలై 12న ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వామపక్ష విద్యార్థి సంఘాలను కలుపుకొని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని కోరారు. రాష్ట్రంలో ఉన్న విద్యారంగ సమస్యను పరిష్కరించాలని,కేజీ టు పీజీ ఉచిత విద్యను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సాయి, కార్తిక్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్‌లో విస్తృతంగా వాహనాల తనిఖీ

**నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్**



హుస్నాబాద్‌లో సిఐ ఎర్రల కిరణ్ సిబ్బందితో కలిసి ఆదివారం పట్టణంలో వాహనాలను విస్తృతంగా తనిఖీ చేశారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లు, మల్లెచెట్టు చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తాలలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. సరైన వాహన ధ్రువపత్రాలు లేనివారికి జరిమానాలు విధించారు. వాహనాదారులు ధ్రువపత్రాలు కలిగి ఉండాలని మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ కిరణ్ తెలిపారు. ట్రిబుల్ రైడింగ్, మైనర్లకు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమన్నారు . పెండింగ్‌లో ఉన్న ఈ చాలన్లు సకాలంలో చెల్లించాలన్నారు. హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట ప్రాంతాల వాహనదారులు తప్పకుండా రోడ్డు రవాణా, ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని సూచించారు. సరైన ధ్రువపత్రాలు లేని 15 వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించి, వాహనాదారులకు జరిమానాలు విధించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మహేష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్య ద్వారానే యాదవ జాతి సర్వతోముఖాభివృద్ధి


### విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్



**నవ తెలంగాణ-సిద్దిపేట**

విద్యద్వారానే యాదవ జాతి సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్ అన్నారు. సిద్దిపేట జిల్లా విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో మామిండ్ల ఐలయ్య యాదవ్ అధ్యక్షతన స్థానిక శ్రీకృష్ణ యాదవ ఫంక్షన్ హాల్లో జరిగిన 10జిపిఎ సాధించిన యాదవ కుల విద్యార్థులను పురస్కారం, తల్లితండ్రులకు సత్కారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పోచబోయిన శ్రీహరి యాదవ్‌తో పాటు పాల్గొన్న యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్‌లు మాట్లాడుతూ యాదవులు ఆర్థికంగా ఓ మేరకు మెరుగ్గా ఉన్నా విద్యాపరంగా చాలా వెనుకంజలో ఉన్నామని, ఇలాంటి ప్రోత్సాహకాలు విద్యార్థుల్లో ఉత్సాహన్నిస్తాయన్నారు. భావితరాలకు స్ఫూర్తిదాయకంగా ఉంటుందన్నారు. సిద్దిపేట నాడు తెలంగాణ ఉద్యమానికి నేడు సామాజిక ఉద్యమాలకు కేంద్ర బిందువన్నారు. స్ఫూర్తివంతమైన కార్యక్రమం నిర్వహించిన నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి పాతుకుల వెంకటేష్ యాదవ్, సీనియర్ నాయకులు దువ్వలమల్లయ్య యాదవ్, వర్గల్ జడ్పీటీసీ బాలమల్లు యాదవ్, యువత అధ్యక్షులు బొల్లు రాము యాదవ్, ఉపాధ్యాయులు నూకలచంద్రశేఖర్ యాదవ్, ఉంద్రాళ్ళరాజేశం యాదవ్, గొట్టె మల్లికార్జున్ యాదవ్, బైరి అనిల్ కుమార్ యాదవ్, లైబ్రేరియన్ రాజు యాదవ్, జిల్లా నాయకులు గొల్ల రాజు యాదవ్, వర్దోలు వేణుయాదవ్, పత్తివెంకటేష్ యాదవ్, నూనెకుమార్ యాదవ్, ఐతం రాజుయాదవ్, రాజబోయిన పర్శరాములు యాదవ్, తెలిజీర్ శ్రీనివాస్ యాదవ్,బొల్లు తిరుపతి యాదవ్,కాటుక నర్సింలు యాదవ్, గందమల కనుకయ్య యాదవ్, ఒగ్గు పూజారి పర్శరాములుయాదవ్ ,సిద్దిపేట పట్టణ అధ్యక్షులు పయ్యావుల ఎల్లం యాదవ్, కౌన్సిలర్ దాసరి శ్రీనివాస్ యాదవ్,మాజీ పట్టణ అధ్యక్షులు తూముల రమేష్ యాదవ్,మండలాల అధ్యక్షులు మర్కుక్ రాజబోయిన కొమురయ్య, సిద్దిపేట రూరల్ ఉడుత రవియాదవ్,ములుగు యాంజాల ఐలయ్య యాదవ్, దూల్మిట్ట సిర్రబోయిన తిరుపతి యాదవ్, మిరుదొడ్డి అర్జున్ యాదవ్, తోగుట అశోక్ యాదవ్,జగదేవపూర్ సుధాకర్ యాదవ్,జిల్లా యువత నాయకులు సందెబోయిన నాగరాజు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీకి కార్యకర్తలుగా సైనికుల పని చేయాలి



**నవ తెలంగాణ-మిరుదొడ్డి**

బీఆర్ఎస్ పార్టీ మిరుదొడ్డి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా ఎన్నికైన పత్తి రాజేందర్‌ను సిద్దిపేట జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి సన్మానం చేశారు. ఈ సందర్భంగా రాజేందర్‌కు శుభాకాంక్షలు తెలిపి సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ కోసం పనిచేయాలని కోరారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ పార్టీ కోసం ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కరాచారి, జెడ్పిటిసి లక్ష్మీ లింగం, ఎంపీపీ సాయిలు సీనియర్ నాయకులు బాపురెడ్డి ,రవీందర్ రెడ్డి, మల్లారెడ్డి, గంగాధర్ గౌడ్, రాములు, గ్రామ అధ్యక్షులు శివ, రాకేష్, మల్లేశం, కిష్టయ్య, యాదగిరి తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజయ డైరీ ఆధ్వర్యంలో పెళ్లి కానుక అందజేత

**నవతెలంగాణ-మద్దూరు**

మండలంలోని మర్మముల గ్రామానికి చెందిన దండ బోయిన కనకయ్య ఇటీవల తన కూతురు వివాహం చేయడంతో అతనికి విజయ డైరీ చైర్మన్ డాకూరి తిరుపతిరెడ్డి రూ. 5 వేల పెళ్లికానుక చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ విజయ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం లో పాలు పోసే ప్రతి సభ్యునికి వారి పిల్లల పెళ్లి చేస్తే విజయ సహకార సంఘం ద్వారా పెళ్లికానుక అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు పీపీ నరసింహారెడ్డి, శ్రీధర్ రెడ్డి, కున నరసింహులు, వేతన కార్యదర్శి అంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు



నవతెలంగాణ మిరు దొడ్డి

ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సౌకర్యాలను రాష్ట్ర ప్రభుత్వం కల్పించడం జరుగుతుందని మండల విద్యాధికారి ప్రభుదాస్ అన్నారు. శుక్రవారం మిరుదొడ్డి మండల కేంద్రంలోని మండల వనరుల కేంద్రంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ప్రభుత్వం అందించిన ట్యాబ్ లను అందజేశారు. విద్యార్థుల సంఖ్య ప్రభుత్వం విద్యార్థులకు అందించే సౌకర్యాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ చేయడానికి ట్యాబ్లు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమంతో పాటు మెరుగైన విద్యాబోధన అందించేందుకు కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యా బోధన అందుతుందని ప్రైవేటు పాఠశాలలకు విద్యార్థులను పంపించి విద్యార్థుల తల్లిదండ్రులు ఆర్థిక ఇబ్బందులకు గురికా వద్దన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన ప్రధాన ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి, నాగరాజు రెడ్డి, భాగ్యలక్ష్మి, జ్యోతి, కృష్ణ, జాకీర్ పలువురు పాల్గొన్నారు.



## పఠనోత్సవంతో విద్యార్థులకు మేలు





**నవతెలంగాణ-కోహెడ:** ప్రభుత్వ పాఠశాలలలో పాఠశాల పఠనోత్సవ కార్యక్రమంతో విద్యార్థులకు చదవడం, రాయడం పట్ల మేలకువలు పెరిగి మేలు చేకూరుతుందని ఎంఈవో పావని అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల విద్యావనరుల కేంద్రంలో ఉపాధ్యాయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని పాఠశాలలకు రాష్ట్ర ప్రభుత్వం ట్యాబ్‌లను పంపిణీ చేసినట్లు తెలిపారు. అలాగే మండలం లోని విద్యార్థులు అందరూ చదవడం, రాయడంతో నైపుణ్యాలను పెంపొందించుకునేలా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ట్యాబ్‌లతో పాఠశాల విద్యా కార్యక్రమాలు ఎప్పటికప్పుడు అందించడానికి, పిల్లలకు విద్యా విషయక అంశాలను వీడియో రూపంలో అందించడానికి ఉపయోగ పడుతుందన్నారు. విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాయిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రవివర్మ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 10న అంగన్వాడీల కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయాలి

- సీఐటీయూ సిద్దిపేట జిల్లా కోశాధికారి జి.భాస్కర్



నవతెలంగాణ-తొగుట

జూలై 10న అంగన్వాడి ఆల్ ఇండియా డిమాండ్స్ డే సందర్భంగా కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు సిద్దిపేట జిల్లా కోశాధికారి జి.భాస్కర్ అన్నారు. శుక్రవారం జూలై 10న ఆల్ ఇండియా డిమాండ్స్ డే సందర్భంగా జిల్లా కలెక్ట రేట్ ధర్నాలో అంగన్ వాడి టీచర్స్,హెల్పర్స్ పాల్గొంటున్నారని అందుకు అనుమతులు ఇవ్వ గలరని మండల పరిధిలో రాంపూర్ లో దుబ్బాక ఐసీడీయెస్ ప్రాజెక్టు సిడిపిఓ చంద్రకళకు సిఐటి యు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐసిడిఎస్ కు బడ్జెట్ పెంచి, బలోపేతం చేయాలని, ఐసిడిఎస్ కు ప్రమాదకరమైన 2020 నూతన జాతీయ విద్యా విధానం చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాం డ్ చేశారు.45వ ఐఎల్సి సిఫారసులు అమలు చేసి అంగన్వాడీ ఉద్యోగులకు కనీస వేతనం రూ.26 వేలు, పెన్షన్,ఇఎస్ఐ,ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు.సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీ ఉద్యోగులకు గ్రాట్యుటీ వెంటనే చెల్లించాలని 4 లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలన్నారు.ఎలాంటి షరతులు లేకుండా మినీ అంగన్ వాడీ టీచర్లను మెయిన్ టీచర్లుగా గుర్తించి ఆయాలను నియమించాలని డిమాండ్ చేశారు.2018 అక్టోబర్లో పెంచిన వేతనం అంగన్వాడీ టీచర్లకు రూ.1,500, హెల్పర్లకు రూ.750, మినీ వర్కర్లకు రూ.1,250 రాష్ట్ర ప్రభుత్వం ఎరియర్స్ తో సహా చెల్లించి 2017 నుండి టిఎ, డిఎ బకాయిలు మొత్తం చెల్లించాలని కోరారు. దీనికి సరిపడా బడ్జెట్ను వెంటనే రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు.3 సంవత్సరాలు రేషన్ షాపు ట్రాన్స్ పోర్ట్ చార్జీలను వెంటనే చెల్లించాలని కోరారు.పిఆర్సి ఎరియర్స్ 2021 జూలై, అక్టోబర్, నవంబర్ మూడు నెలలవి చెల్లించకపోవడం సరైంది కాదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ తొమ్మిదేళ్ళలో ఈసిడియెస్ కు 40శాతం నిధులు తగ్గించి వ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్రలు చేస్తుందని విమర్శించారు.ఆరోగ్య లక్ష్మి మెనూ ఛార్జీలు పిల్లలకు రూ.1.15 పైసలు నుండి రూ.5, గర్భిణీ,బాలింతలకు రూ.2.40పైసల నుండి రూ.10లకు పెంచాలన్నారు. డబుల్ సిలిండర్ అన్ని కేంద్రాలకు ఇవ్వాలని కోరారు. ఈ సమస్యల పరిష్కారం కరకు జూలై 10న అంగన్వాడి ఆల్ ఇండియా డిమాండ్స్ డే సందర్భంగా సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ ధర్నాలో టీచర్స్,హెల్పర్స్ అందరు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్స్ మాదవి,అనిత, వసంత, శ్యామల, స్వప్న, రేఖ, రేణుక, విజయ, జ్యోతి, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్ల పట్టాల పంపిణీ



**నవతెలంగాణ జగదేవపూర్ :** ప్రజల ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం అని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి శుక్రవారం తెలిపారు. జగదేవపూర్ మండల కేంద్రంలో రెవెన్యూ శాఖ సహకారంతో ఏర్పాటు చేసిన ఇండ్ల స్థలాల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అన్నారు. అనునిత్యం ప్రజల కోసం ఆలోచించే ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ఎమ్మెల్సీ యాదవ రెడ్డి,ఆర్ డి ఓ విజయేందర్ రెడ్డి, లు మాట్లాడుతూ తిమ్మాపూర్ గ్రామ ప్రజలు ప్రభుత్వ భూమి సర్వే నెం. 122 లో ఇండ్లు కట్టుకున్న 76 మంది రైతులకు ఇండ్ల స్థలాల పట్టా పంపిణీ కార్యక్రమంను స్థానిక సర్పంచ్ లక్ష్మి రమేష్ సహకారంతో అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ బాలేశం గౌడ్,జడ్పీటిసి సుధాకర్ రెడ్డి, పిఏసీఎస్ చైర్మన్ ఇంద్రసేనా రెడ్డి, ఆత్మకమిటి చైర్మన్ గుండ రంగారెడ్డి, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు కిరణ్ గౌడ్, ఎంపీటీసీ కవిత,సర్పంచ్ ల ఫోరం మండలాధ్యక్షుడు రచర్ల నరేష్, కో అప్షన్ ఎక్బల్,మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ ,సర్పంచ్ లు చంద్రశేఖర్, యదవరెడ్డి, లక్ష్మీ శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి,వైస్ ఎంపీపీ భగవాన్,స్థానిక బీఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నాగరాజు,ఉప సర్పంచ్ ల ఫోరమ్ మండల అధ్యక్షుడు మల్లేష్, కొండపోచమ్మ డైరెక్టర్ కనకయ్య, పిఏసీఎస్ డైరెక్టర్ వెంకటనర్సయ్యమండల తహశీల్దార్ రాఘవేంద్ర రెడ్డి,ఆర్ఐ నాగరాజు, తిమ్మాపూర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చెరువుల అక్రమ తవ్వకాల్లో అధికారుల వాటా ఎంత?



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని పలు గ్రామాల్లో చెరువుల అక్రమ తవ్వకాల్లో అధికారుల వాటా ఎంతనో స్పష్టం చేయాలని బీజేవైఎం జిల్లా కార్యదర్శి మనోజ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని కొన్ని గ్రామాలలో కొంతమంది ప్రజాప్రతినిధులు ఇటిక వ్యాపారులకు చెరువులో మట్టి అమ్ముకుంటున్నారని అక్రమ మట్టి తవ్వకాల్లో అధికారులు మామూళ్ల మత్తులో మునిగి పట్టించుకోవడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు చెరువుల్లో కుంటల్లో ఇష్టరాజ్యాంగ తవ్వకాలు జరుపుతున్నారు ఇటుక వ్యాపారులు అధిక సంఖ్యలో ట్రాక్టర్లతో వేల ట్రిప్పులు కొడుతూ ఇష్టరాజ్యాంగ వ్యవహరిస్తున్నారు ఆయన అన్నారు. అధికారుల అండదండల తోటే చెరువులలో మట్టి తరలిస్తున్నారని ఆయన అన్నారు చెరువుల్లో పూడిక మట్టిని మాత్రమే అది కూడా గడ్డపార, పార ఉపయోగించి తీయాలిసి ఉన్న అధికారుల నిర్లక్ష్యం వల్ల అధిక లోతు తవ్వితే చెరువులు లోతై ప్రమాదం పొంచి ఉంటుందని ఆయన తెలిపారు ఇప్పటికీ ఐన అక్రమ తవ్వకాలు చేయకుండా జిల్లాస్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రామకృష్ణారెడ్డి. నర్సింహులు. రాజు. ప్రశాంత్. నర్సయ్య. అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో తల్లిపై దాడి చేసిన కొడుకును రిమాండ్‌కు తరలింపు

నవతెలంగాణ-తొగుట

మద్యం మత్తులో తల్లిపై దాడిచేసి గాయపరిచిన కొడుకును అరెస్ట్ చేసి రిమాండ్ తరలించామని యెస్ఐ బి.కరుణాకర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 19 వ తేదీన రాత్రి సమయంలో మండలం లింగాపూర్ గ్రామాని కి చెందిన బండారి వెంకటలక్ష్మి ని కొడుకు బండారి బాలకృష్ణ గాయపరిచారు .మద్యం తాగిన మైకంలో డబ్బుల కోసం వేధిస్తూ ఇంట్లో ఉన్న చాకు,కత్తెర తీసుకొని విచక్షణా రహితంగా తన తల్లిని చేతుల, కాళ్లపై పొడిచాడు.తల్లి బండారు వెంకటలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన 29 తేదీ రాత్రి బాలకృష్ణ స్వగ్రామా నికి వెళుతుండగా అదుపులోకి తీసుకొని అరెస్టు చేశామని చెప్పారు. శుక్రవారం జ్యుడీషియల్ రిమాండ్ కు పంపించామని యెస్ఐ తెలిపారు.

## జిల్లా యాదవ యువత అధ్యక్షులుగా బొల్లు రాము యాదవ్



నవతెలంగాణ-సిద్దిపేట

అఖిల భారత యాదవ యువత మహాసభ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు గా సిద్దిపేట పట్టణానికి చెందిన బొల్లు రాము యాదవ్ ని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బద్దుల బాబురావు, జాతీయ ప్రధానకార్యదర్శి రాజబోయిన లక్ష్మణ్ యాదవ్ మార్గ దర్శకత్వంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల రాజేందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి పోచబోయిన శ్రీహరి యాదవ్ సమక్షంలో రాష్ట్ర యువత అధ్యక్షులు ఐలబోయిన రమేష్ యాదవ్ చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాము అనేక సంవత్సరాలనుండి ఉమ్మడి మెదక్ జిల్లా మురళి యాదవ్ ,పయ్యావుల రాములు యాదవ్ తో పాటు ప్రస్తుత సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మామిండ్ల ఐలయ్య యాదవ్ నాయకత్వం లో జరిగిన పలుకార్యక్రమాల్లో చురుకుగా, క్రియాశీలంగా పాల్గొన్నారని, అందుకే వారి సేవలు భవిష్యత్తు లో మరింత సంఘానికి ఉపయోగపడాలని ఈ బాధ్యతలను అప్పగించామన్నారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ ఈ బాధ్యతలు అప్పగించిన జాతీయ, రాష్ట్ర, జిల్లా నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమం వివిధ జిల్లాల అధ్యక్షులు ఐలయ్య యాదవ్, మల్లేష్ యాదవ్, మల్లేష్ యాదవ్, అయిలేష్ యాదవ్, యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్, నాయకులు వెంకటేష్ యాదవ్, బాలమల్లు యాదవ్, రాజుయాదవ్, గణేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, కుమార్ యాదవ్, వెంకటేష్ యాదవ్, రాజేశ్వర్ యాదవ్, యాదగిరి యాదవ్, శ్రీకాంత్ యాదవ్, తిరుపతి యాదవ్, పర్శరాములు, శ్రీనివాస్ యాదవ్, శ్రీశైలం యాదవ్, అశోక్ యాదవ్, నర్సింలు యాదవ్, శ్రీకాంత్ యాదవ్, రాజు యాదవ్, కిరణ్ యాదవ్, కొమురయ్య యాదవ్, అయిలేష్ యాదవ్, కన్నాయాదవ్, రవియాదవ్, సిద్దిపేట పట్టణ అధ్యక్షులు పయ్యావుల ఎల్లంయాదవ్, శ్రీనివాస్ యాదవ్, రాము యాదవ్ , నాగరాజుయాదవ్, శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

## తెలంగాణ గొప్ప కళాకారుడిని కోల్పోయింది









**నవతెలంగాణ-తొగుట:** ప్రముఖ కవి, గాయకుడు, తెలంగాణ గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయి చంద్ మరణంతో తెలంగాణ గొప్ప కళాకారున్ని కోల్పోయిందని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొ న్నారు. మండల కేంద్రమైన తొగుటలో గురువారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అమర వీరుల స్తూపం వద్ద సాయిచంద్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పిఏసీఎస్ చైర్మన్ కె. హరికృష్ణా రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు సిరినేని గోవర్ధన్ రెడ్డి, ఎంపీటీసీ వేల్పు ల స్వామి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది రాం రెడ్డి,మండల పార్టీ మాజీ అధ్యక్షులు కుంభాల శ్రీని వాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బక్క కనకయ్య, మండల యూత్ కమిటీ అధ్యక్షుడు మాదా సు అరుణ్ కుమార్,నాయకులు సుతారి రమేష్, సిలివేరి శ్రీనివాస్ గౌడ్,తగరం అశోక్, వడ్డె ఎల్ల య్యచెరుకు లక్ష్మారెడ్డి,రడం భాస్కర్ గౌడ్,ఒర్రె ఆంజనేయులు, తూముకుంట్ల కిష్టారెడ్డి, కొంగరి మహేష్, షేక్ అబీద్ హుస్సేన్, జంగిడి భిక్షపతి, మదారం ప్రశాంత్, బోయిని బాలరాజు,సుతారి రాంబాబు, భాను, చరణ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**నవతెలంగాణ-సిద్దిపేట :** తెలంగాణ ఉద్యమకారుడు ప్రముఖ గాయకుడు, రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ సాయి చందు హఠాన్మరణం విచారకరమని పలు ప్రజా సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం అంబేద్కర్ సర్కిల్ లో విద్యార్థి, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సాయి చందు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వివిధ సంఘాల నాయకులు పోచబోయిన శ్రీహరి యాదవ్, పి.శంకర్ ,ఎస్.వి. శ్రీకాంత్ లు మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో సాయి చందు క్రియాశీలక పాత్ర పోషించాడని, వేలాది వేదికల పైన ప్రత్యేక రాష్ట్ర కాంక్షను రగిలించేలా తన మాటలతో ,ఆటపాటతో ప్రజలందరినీ ఉర్రూతలూగించాడని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తరువాత రాష్ట్రం చైర్మన్ గా బాధ్యతలునిర్వర్తిస్తూనే అనేక అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ సభల్లో చురుకుగా పాల్గొని అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ప్రచారం చేయడంలో కృషి చేశాడని కొనియాడారు. సాయి చంద్ కులాంతర వివాహం చేసుకొని ఆదర్శప్రాయంగా నిలిచారని తెలిపారు. అతి చిన్న వయసులో గుండెపోటుతో మరణించడం విచారకరమని, తెలంగాణ సమాజం అరుదైన గాయకుణ్ణి, నాయకున్ని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు ఐలయ్య, ఎల్లన్న, తెలంగాణ మాలమహానాడు నాయకులు దేవయ్య, డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు బి.వినయ్, నాయకులు భీమ్ శేఖర్ ,మాల మహనాడు జిల్లా అధ్యక్షుడు ఎల్లేష్, యండి ఎస్ ఎస్ జిల్లా అధ్యక్షుడు కిరణ్ ,తెలంగాణ అంబేద్కర్ సంఘం నేత చిప్పల యాదగిరి పాల్గొన్నారు.

**నవతెలంగాణ- గజ్వేల్ :** తెలంగాణ ఉద్యమకారుడు, కవి,గాయకుడు, సాయి చంద్ గుండెపోటుతో మరణించడం తెలంగాణ బి ఆర్ ఎస్ పార్టీ కి తీరని లోటు అని, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ .రాజమౌళి పాలకవర్గం, అభిప్రాయపడ్డారు. శుక్రవారం గజ్వేల్ మున్సిపల్ సాధారణ సమావేశంలో మృతి చెందిన సాయి చందు కు ఘన నివాళులు అర్పించి, మౌనం పాటించి, సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయిచంద్ మరణం యావత్ తెలంగాణ ప్రజలను ఎంతో బాధకు గురిచేసిందన్నారు.. తన ఆటపాటతో తెలంగాణ ఉద్యమంలో గొప్ప పాత్ర పోషించి ఎంతో మందికి ఉద్యమ స్ఫూర్తిగా నిలిచారన్నారు. ఉద్యమంలో ఆయన పోషించిన పాత్ర తెలంగాణ సమాజం ఎన్నటికీ మరవదని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్, కమిషనర్ విద్యాధర్, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

**నవతెలంగాణ-నంగునూరు :** తెలంగాణ ఉద్యమకారుడు, ప్రముఖ గాయకుడు, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయి చంద్ మరణం తీరని లోటని ప్రజాప్రతినిధులు వెల్లడించారు. గురువారం రాత్రి నంగునూరు మండలంలోని బద్దిపడగ, తిమ్మాయిపల్లి, అక్కెనపల్లి తదితర గ్రామాల్లో సాయిచంద్ మృతి పట్ల కొవ్వత్తులతో నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాడు తెలంగాణ ఉద్యమంలో లక్షలాది మందిని ఉర్రూతలూగించాడన్నారు. నేడు స్వరాష్ట్ర అభివృద్ధి విధానాన్ని ప్రజలకు పాట రూపంలో చెబుతున్న గొంతుక మూగబోయిందన్నారు. తెలంగాణ ఉద్యమ గాయకుడు, అత్యంత ఆత్మీయుడు, సాయిచంద్ మృతి అత్యంత బాధాకరమన్నారు. వ్యక్తిగతంగా, పార్టీ పరంగా తీరని లోటన్నారు. సాయిచంద్ భౌతికంగా మన మధ్య లేకున్నా పాట రూపంలో, తెలంగాణ ఉద్యమంలో ఆయన పోషించిన పాత్ర రూపంలో అందరి గుండెల్లో చిరకాలం నిలిచే ఉంటారన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బద్దిపడగ కిష్టారెడ్డి, సర్పంచ్లు శ్రీమంతుల వెంకటేశం, ఏల లతా కృష్ణ,బీఆర్ఎస్ అనుబంధ సంఘాల నాయకులు తప్పెట పర్శరాములు, గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.

## రైతులకు కంది విత్తనాలు పంపిణీ



**నవతెలంగాణ- సిద్దిపేటరూరల్:** మండల పరిధిలోని బుస్సాపూర్ గ్రామంలో శుక్రవారం జాతీయ ఆహార భద్రత పథకం ద్వారా 50 మంది రైతులకు నాలుగు కిలోల చొప్పున కంది విత్తనాలు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది అని సర్పంచ్ సదాశివరెడ్డి అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ మంత్రి హరీష్ రావు సహకారంతో మండల వ్యవసాయ అధికారి పరశురాం రెడ్డి ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగిందిని అన్నారు. రైతులు పంటలకు సంబంధించిన ఏ సమస్య అయినా వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు పాటిస్తూ చీడపురుగుల నుండి పంటను రక్షించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ప్రేమ్ సాయి, రైతులు తదితరులు పాల్గొన్నారు

## పార్టీ కార్యకర్తలను అన్ని విధాలా ఆదుకుంటాం



నవతెలంగాణ-గజ్వేల్

బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలను ప్రభుత్వం, పార్టీ అన్ని విధాలా ఆదుకుంటుందని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. గజ్వేల్ మండలం దాచారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త ఎలేశ్వరం నరేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ వారి కుటుంబాన్ని పరామర్శించారు. మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, సర్పంచ్ బాగ్య నర్సింలు,మాజీ ఎంపీపీ చిన్న మల్లయ్య బారాస కార్యకర్తలు మహేష్, బాల్ నర్సయ్య ఉన్నారు.

## బెజుగామ పాఠశాలలో బుక్స్ పంపిణీ



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ మండలం బెజుగామ గ్రామం ప్రభుత్వ పాఠశాల లో శుక్రవారం లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు సయ్యద్ మతీన్, సభ్యుల ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ బుక్స్,పెన్నులు, పెన్సిల్స్ అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు సయ్యద్ మతీన్ మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని తల్లి తండ్రులకు,గ్రామానికి మంచి పేరు తేవాలని లయన్స్ క్లబ్ సేవాకార్యక్రమాలలో భాగంగా ఉపాధ్యాయులు లయన్ సత్యనారాయణ కోరిక మేరకు లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ సభ్యుల సహకారంతో విద్యార్థులకు బుక్ మెటీరియల్స్ అందజేశామన్నారు. సేవ చేయడమే లయన్స్ క్లబ్ లక్ష్యం అని ప్రతి ఒక్కరూ సేవా నిరతి కలిగి ఉండాలని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం,లయన్ నేతి శ్రీనివాస్, దొంతుల సత్యనారాయణ, ఎల్లం రాజు, నాగేందర్, అజయ్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## చేతి వృత్తుల లబ్ధిదారుల కోసం క్షేత్రస్థాయిలో పరిశీలన ప్రారంభం.



నవతెలంగాణ-తొగుట

చేతి వృత్తుల లబ్దిదారుల కోసం క్షేత్రస్థాయిలో అధి కారులు పరిశీలన ప్రారంభం అయింది. శుక్రవారం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఎంపీడీఓ శ్రీధర్ ఆదే శానుసారం గ్రామ పంచాయతీ కార్య దర్శులు దర ఖాస్తు చేసుకున్నా లబ్దిదారుల వివ రాలు సేకరిస్తున్నారు.సీఎం కేసీఆర్ చేతి వృత్తుల వారికి రూ. 1 లక్ష సహాయం కోసం ప్రభుత్వ ఆదేశానుసారం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులను ఇంటింటి వెళ్లి వివరాలు సేకరించారు.

## కార్యకర్తలకు కాంగ్రెస్ అండ



నవతెలంగాణ- గజ్వేల్

కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి అన్నారు. శుక్రవారం గజ్వేల్ పట్టణంలో అనారోగ్యం గురైన కాంగ్రెస్ కార్యకర్త మైసరాములును ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని కార్యకర్తలందరినీ ఆదుకొని ముందుకు తీసుకువెళ్తామన్నారు. కార్యకర్తలు అధైర్యపర్వద్దన్నారు. ప్రతి కార్యకర్తను కాంగ్రెస్ పార్టీ కాపాడుకుంటుందని ఆయన అన్నారు. గత పది సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారం లేకున్నా పార్టీ కార్యకర్తలను ఆపద సంపదలకు అందుబాటులో ఉండి సేవలందిస్తున్నమన్నారు. గజ్వేల్ నియోజకవర్గం లో అన్ని మండలాల్లో పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్నామన్నారు. ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో ప్రతి కార్యకర్తను కలిసి వారికున్న ఇబ్బందులను తెలుసుకుంటున్నమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాయిని యాదగిరి, మల్లారెడ్డి, గుంటుక శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## ఆర్అండ్ఆర్ కాలనిలో హెల్త్ క్యాంపు


**నవతెలంగాణ-తొగుట:** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్ అండ్ ఆర్ కాలని లో హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్నమని అధ్యక్షుడు రాధాకృష్ణ తెలిపారు.శుక్రవారం ఒక ప్రకటన ద్వారా తెలిపిన వివరాల ప్రకారం గజ్వేల్-ప్రజ్ఞా పూర్ లయన్స్ క్లబ్ అధ్వర్యంలో ప్రముఖ వైద్యుల అందరిచే శనివారం ఉదయం 8 గంటలకు హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.నేతి పర మేష్ బేకరీ వద్ద,వియెస్ విద్యా నికేతన్ స్కూల్ ఆర్ అండ్ ఆర్ కాలనీ సంగాపూర్ వద్ద క్యాంపు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.వైద్యులు పేషం ట్లను పరిశీ లించి అవసరం అయిన వారికి మందు లు,గోలీలు అందిస్తాతారని అన్నారు.

## బీఆర్ఎస్ విజయానికి కృషి చేస్తా



**నవతెలంగాణ-దుబ్బాక:** దుబ్బాకలో బిఆర్ఎస్ గెలుపునకు తన శాయశక్తులా కృషి చేస్తానని బీఆర్ఎస్ 46వ బూత్ అధ్యక్షుడు చెరుకు దేవరాజు ముదిరాజ్ అన్నారు.మెదక్ ఎంపీ,బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు బిఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గుండెల్లి ఎల్లారెడ్డి,రాష్ట్ర నాయకులు రొట్టె రాజమౌళి,గన్నె భూమిరెడ్డి,రెండో వార్డ్ కౌన్సిలర్ గోనెపల్లి దేవలక్ష్మి సంజీవరెడ్డిల సమక్షంలో శుక్రవారం దుబ్బాక పురపాలిక పరిధిలోని చెల్లాపూర్ వార్డ్ 46వ బూత్ కమిటీని ఎన్నుకోవడం జరిగిందని, అధ్యక్షుడిగా చెరుకు దేవరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు దుబ్బాక పట్టణ అధ్యక్షుడు పల్లె వంశీకృష్ణ గౌడ్ చెప్పారు.దుబ్బాక పురపాలికలో బిఆర్ఎస్ బలోపేతానికి ప్రతి ఒక్కరు కంకణ బద్దలై ఉండాలని ఆ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ కార్యకర్తలు ఉన్నారు.

## గ్రూప్-4 పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు



నవతెలంగాణ-దుబ్బాక

జూలై 1 న జరగనున్న గ్రూప్- 4 పరీక్షలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, పరీక్ష కేంద్రాల్లో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు దుబ్బాక సీఐ మున్నూరు కృష్ణ చెప్పారు. దుబ్బాక పురపాలిక కేంద్రంలో ఆరు పరీక్ష కేంద్రాల్లో గ్రూప్-4 పరీక్షలు జరగనున్నట్లు తెలిపారు. సీఐ మున్నూరు కృష్ణ నేతృత్వంలో దుబ్బాక,భూంపల్లి,మిరుదొడ్డి ఎస్ఐలు బత్తుల మహేందర్, గంగరాజు,శ్రీనివాస్ పర్యవేక్షణలో 40 మంది సిబ్బందితో కలిసి పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశామన్నారు. అభ్యర్థులు పరీక్ష సమయానికి రెండు గంటల ముందే పరీక్ష కేంద్రాల చేరుకోవాలని, ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్, షూ వెంట తీసుకురావద్దని సీఐ కృష్ణ సూచించారు. శుక్రవారం దుబ్బాక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో ఇన్విజిలేటర్ల శిక్షణ కార్యక్రమంలో భాగంగా లైజన్ ఆఫీసర్ వీరేష్,చీఫ్ సూపరిండెంట్‌లు లక్ష్మీనారాయణ, రామచంద్రం పలు సూచనలు చేశారు.

## పలు కుటుంబాలకు కత్తి కార్తీక పరామర్శ



నవతెలంగాణ దుబ్బాక రూరల్

దుబ్బాక మండల పరిధిలో పద్మనాభునిపల్లి గ్రామ సర్పంచ్ కండ్లకోయ పర్శారాములు తండ్రి రాజయ్య (70) గుండెపోటుతో మృతి చెందారు. హబ్షిపూర్ గ్రామానికి చెందిన అబ్బుల యాదమ్మ (50) గుండె పోటు తో మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలంగాణ కాంగ్రెస్ అధికార ప్రతినిధి దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ వారి కుటుంబ సభ్యుల్ని శుక్రవారం కలిసి పరామర్శించారు. కార్యక్రమంలో దేవస్వామి (ఓబీసీ మండల్ ప్రెసిడెంట్,దుబ్బాక), కొత్త దేవి రెడ్డి (బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ దుబ్బాక), టీపీసీసీ మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కర్నల్ శ్రీనివాసరావు , ఐరేని సాయితేజ గౌడ్ పాల్గొన్నారు.

## ముగిసిన 92వ అషాడి ఉత్సవాలు



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని భావానందాపూర్‌లో రుక్మిణి పాండురంగ దేవాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.92వ ఆషాడ ఉత్సవాలకు తెలంగాణ రాష్ట్రంతో పాటు వివిధ రాష్ట్రాల భక్తులు విశేష సంఖ్యలో హజరై మొక్కలు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా చాటలతో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించటం ఇక్కడ ప్రత్యేకత. గత వారం రోజులుగా నిర్వహించిన 92వ ఆషాడి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి ఈ కార్యక్రమంలో సత్యనారాయణ శర్మ, విఠలశర్మ,రసరాజ శర్మ, శశిధర్ శర్మ, వేంకటేశ్వర శర్మ, రాధపతి శర్మ ,మాధవశర్మ,,పురోహితులు భకులు, పాండురంగ ఆశ్రమం నిర్వాహకులు తదితరులున్నారు.


## కులమతాలు లేని సమాజం నిర్మించుకోవాలి



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం రామవరం గ్రామంలో పౌరహక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామవరం ఎంపీటీసీ లింగాల శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ అన్ని కులాలు ఐక్యమత్యంగా ఉంటు, కుల మతాలు అనేవి కనిపించని సమాజాన్ని నిర్మించుకోవాలని అన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డ తరువాత సీఎం కేసీఆర్ దళిత, గిజనులకు నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్ కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎస్.ఐ కుమారస్వామి, రెవేన్యూ ఇన్స్పెక్టర్ రాజు, ఉపసర్పంచ్ కనకయ్య, వార్డు సభ్యులు బానోత్ భాస్కర్ నాయక్, నాయకులు లింగాల నర్సింహులు, పర్శరాములు, యాదగిరి, ప్రశాంత్, వంశీ, వెంకటయ్య గ్రామస్థులు, పాల్గొన్నారు.

## గ్రంథాలయ ఉద్యోగి భారతికి ఘన సన్మానం



**నవతెలంగాణ-దుబ్బాక:** దుబ్బాక పట్టణ కేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో ఆఫీసు సబ్ అటెండర్ గా గత 14 ఏళ్లుగా (2009-2023) విధులు నిర్వహిస్తున్న అన్నం భారతి శుక్రవారం పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా ఆమెకు జిల్లా గ్రంథాలయ ఉద్యోగులు ఘనంగా వీడ్కోలు పలికారు.ఈమేరకు సిద్దిపేటలోని జిల్లా గ్రంథాలయంలో జిల్లా కార్యదర్శి ఏవిఎన్ రాజు పదవీ విరమణ పొందుతున్న భారతికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.వారు మాట్లాడుతూ, ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజమని, ఇన్నాళ్లుగా గ్రంథాలయ శాఖకు భారతి చేసిన సేవలను కొనియాడారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు తిరుపతిరెడ్డి దాసరి రాజు, ముజాఫర్, కనకలక్ష్మి, వెంకటయ్య రామ్ రెడ్డి, సాయి భవాని, సబిత, చంద్రయ్య, మల్లయ్య, ఉమాపతి, భరత్, హరి, బా నర్స్, దుబ్బాక లైబ్రేరియన్ డి.రాజు, పలువురున్నారు.

## విశ్వకర్మల మండల కమిటీల ఎన్నిక



**నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్:** అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ హుస్నాబాద్ మండల పట్టణ సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. హుస్నాబాద్ మండల అధ్యక్షులుగా సుదర్శన చారి, ఉపాధ్యక్షులు ఉప్పుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పేకటపల్లి రాజు, కోశాధికారి ఒంగోలు భాస్కర చారి, సహాయ కార్యదర్శిగా రేవోజ రవీందర్, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. పట్టణ కమిటీ అధ్యక్షునిగా చేన్నోజు నాగభూషణం , ఉపాధ్యక్షులు ఎగ్గోజు కనకయ్య, కోశాధికారి కూరల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పోలోజు రాజు, సహాయ కార్యదర్శిగా సదానందం ,కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. హుస్నా బాద్ మండల, పట్టణ కమిటీని జాతీయ అధ్యక్షులు రాచమల్ల అన్నమాచార్య ఆదేశానుసారం ఎన్నుకున్నట్లు హుస్నాబాద్ మండల అధ్యక్షుడు సుదర్శన చారి తెలిపారు.

## దేశ్ పాండే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ర్యాలీ





**నవతెలంగాణ-నంగునూరు:** నంగునూరు మండలం రాజగోపాల్ పెట్ గ్రామంలో దేశ్ పాండే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులచే స్కిల్ ఇన్ విలేజ్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎంపీటీసీ సుమలత - చందు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వినోద, సిద్దిపేట క్లస్టర్ ట్రైనర్ మాచర్ల లావణ్య హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2017 సంవత్సరంలో కర్ణాటక రాష్ట్రంలోని పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి మంచి విజయాన్ని సాధించారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా (ఎస్ఐవి ) కార్యక్రమాన్ని మూడు జిల్లాలలో సిద్దిపేట, కామారెడ్డి, నిజామాబాద్ లలో ప్రారంభించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం విద్యార్థులలో సృజనాత్మకత, ఆంగ్ల భాష పైన అవగాహన, సులభతరంగా ఆంగ్ల భాషను నేర్చుకోవడం వంటి వాటిపైన ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.ఇలాంటి మంచి కార్యక్రమాన్ని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు ఎం.డీ. కమాల్ షరీఫ్, ఎం.డీ. ఇజాజ్ , రంగు రాజు, పరమండ్ల మల్లేశం, రాజగోపాల్ పేట ఎస్ఐవి టీచర్ గంధమల్ల యాదగిరి, పాలమాకుల ఎస్ఐవి టీచర్ ఏటి రేణుక, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గాధషార్ట్ ఫిలింలో నటించిన జర్నలిస్టులు, ప్రజా ప్రతినిధులు



**నవతెలంగాణ-తొగుట:** గ్రామీణ ప్రాంతాల్లో అన్నదమ్ముల మధ్య నెలకొన్న భూ పంచాయితీ ఈ చిత్రంలో ఉన్న సారాంశం అని దర్శకుడు అచ్యుత్ రెడ్డి తెలిపారు.శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ గాధ షార్ట్ ఫిలిం మండల పరిధిలోని గుడికందుల,ఘనాపూర్, వర్దరాజ్ పల్లి గ్రామం,మిరుదొడ్డి మండల కేంద్రంలో గత వారం రోజులుగా షుటింగ్ నిర్వ హించారు.ఈ గాధ షార్ట్ ఫిలింలో మిరుదొడ్డి సర్పంచ్ తుపాకుల రాములు,తొగుట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉళ్ళెంగల సాయి కుమార్,రిపోర్టర్ కృష్ణ గౌడ్ నటించారు.ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అన్నదమ్ముల మధ్య నెలకొన్న భూ పంచాయితీ నేపథ్యంలో ఈ చిత్రంలో ఉన్న సారాం శం అన్నారు.గ్రామంలోని ప్రజా ప్రదినిధులు, గ్రామ పెద్దలు, చివరికి చట్టం నేటి సమాజములో జరుగు తున్న తీరు మీద ఈ చిత్ర కథ కొనసాగుతుందని తెలిపారు. అతి త్వరలో ఈ సినిమ విడుదల అవు తుదని ఈచిత్రనికి సహకరించిన గ్రామస్థులకు ధన్యవాదాలు తెలిపారు.ప్రేక్షకులు ఈ లఘు చిత్ర ము చూసి మమ్మల్ని ఆదరించాలని కోరారు.